

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 111 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 27 ఆగస్టు 2025 | వెల : 4/-

## స్థానిక సంస్థల ఎన్నికల కోసం
# కసరత్తు



- స్థానిక సంస్థల ఎన్నికల వేళ.. నోటిఫికేషన్ విడుదల చేసిన ఎన్నికల కమిషన్
- గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల
- గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల
- ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం


**హైదరాబాద్**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం తన కసరత్తును రాష్ట్ర ఎన్నికల సంఘం ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. అయితే ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో - మిగతా3లో



### గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

- ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుంది
- బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చు
- బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ



### కొత్త చట్టం అధికారపార్టీకి చుట్టమైతే?

- ప్రత్యేకించి కేంద్రంలో పూర్తి మెజార్టీ లేని నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీహారు ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌లను కట్టడి చేయడానికి కూడా దీన్ని వాడవచ్చని కాంగ్రెస్ వ్యాఖ్యా
- బీజేపీయేతర పక్షాలు ముఖ్యమంత్రులు, మంత్రులను పదవి నుంచి తప్పించి ప్రభుత్వాలను అస్థిర పరచడానికి ఇది ఒక ఆయుధం అవుతుందన్న సందేహాన్ని పలువురు వ్యక్తం
- ఈ బిల్లుపై టీడీపీ, జేడీ(యూ)లు కూడా మథన పడుతున్నట్లుగా కనిపిస్తుంది.



పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు

**వినాయక చవితి శుభాకాంక్షలు**

నేడు వినాయక చవితి సందర్భంగా పత్రిక కార్యాలయానికి సెలవు. కావున రేపు (గురువారం) పత్రిక వెలువడదు. పునర్దర్శనం శుక్రవారం.



### బీహార్ ఎన్నికలకు ముందే కొత్త అధ్యక్షుడి ఎంపికకు బీజేపీ సన్నాహాలు

- బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీ ప్రకటనకు ముందే నూతన అధ్యక్షుడిని ఎన్నుకోవాలని యోచిస్తోంది
- త్వరలో అధికారికంగా ఈ నిర్ణయం వెలువడే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు
- ఈసారి పార్టీ జాతీయ అధ్యక్ష పదవిని మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ ఇటీవల వార్తలు
- అందులో ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఏపీ బీజేపీ ఎంపీ పురందేశ్వరీతోపాటు పలువురి పేర్లు

# అదే కోటా... అదే తీర్మానం?



- మళ్లీ గవర్నర్ కోటాలోనే కోదండరాంకు ఎమ్మెల్సీ హోదా
- ఈ నెల 29న కేబినెట్ భేటీలోనా లేక
- సెప్టెంబర్ 17 తర్వాతి కేబినెట్‌లోనా?
- ఓయూ వేదికగా సీఎం వ్యాఖ్యల నేపథ్యంలో కోదండరాంకు ఎమ్మెల్సీ పదవిపై చర్చ

**హైదరాబాద్**

'మరో 15 రోజుల్లో కోదండరాంను ఎమ్మెల్సీని చేస్తా. ఎవరు ఆపుతారో చూస్తా'అంటూ ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతున్నాయి. కోదండరాంతోపాటు కాంగ్రెస్ నేత ఆమేర్ అలీఖాన్‌ల శాసనమండలి సభ్యత్వాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో సీఎం చెప్పినట్లు మళ్లీ కోదండరాంను ఎలా ఎమ్మెల్సీ చేస్తారనే ప్రశ్న తలెత్తుతోంది. అయితే మళ్లీ గవర్నర్ కోటాలో, రాష్ట్ర మంత్రివర్గ తీర్మానంతోనే ఆయన్ను మరోసారి ఎమ్మెల్సీ చేయాలని సీఎం నిర్ణయం తీసుకున్నారని.. అందుకే ఆయనకు పదవిపై ఘంటాపథంగా మాట్లాడారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమితులైన - మిగతా3లో



### వరద ఉగ్రరూపం.. కొట్టుకుపోయిన హైవే

- హిమాచల్ ప్రదేశ్‌లో తీవ్ర స్థాయి వర్షాలు విరిగిపడ్డ కొండచరియలు
- భారీ వరదల వల్ల దెబ్బతిన్న కిరాట్పూర్-మనాలీ జాతీయ హైవే
- మండీ, మనాలీ లో పూర్తిగా స్తంభించిపోయిన ట్రాఫిక్

## దొంగ ఓట్లను తొలగించి అసెంబ్లీ ఎన్నికలకు
# వెళదామా?

- ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా
- కాంగ్రెసోళ్లు కన్పిస్తే రాళ్లతో కొట్టేంత కోపంతో ప్రజలున్నారు
- ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్న పార్టీ కాంగ్రెస్
- 20 నెలల పాలనలో పంచాయతీలకు పైసలియ్యని ఏకైక పార్టీ కాంగ్రెస్సే
- పంచాయతీలకు నిధులిస్తోంది కేంద్ర ప్రభుత్వమేకేంద్ర నిధుల కోసమే లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలనుకుంటున్నారు



**హైదరాబాద్**

దొంగ ఓట్లతో బీజేపీ నేతలు గెలిచారంటూ పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ఆరోపణలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. "అధికారంలోకి ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కాబట్టి వెంటనే దొంగ ఓట్ల జాబితాను బయటపెట్టండి. ఆ దొంగ ఓట్లను తొలగించాలని ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాయండి. ఆ తరువాత అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికల్లో వెళ్లండి. ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే - మిగతా3లో

### తెలంగాణ అసెంబ్లీ స్పెషల్ సెషన్‌కు ముహూర్తం ఖరారు

- ఈ నెల 29న తెలంగాణ కేబినెట్ భేటీలో స్పెషల్ సెషన్‌కు సంబంధించిన ఎజెండా ఖరారు
- మూడు లేదంటే ఐదు రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.
- కాళేశ్వరం కమిటీ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికతో పాటు బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చించే యోచనలో ప్రభుత్వం



### బిహార్ 'ఓట్ల చోరీ' విమర్శలు.. ప్రజాభిప్రాయం కోరనున్న ఈసీ




- ప్రజల ఓట్లను దొంగిలించే ప్రయత్నాలు చేస్తోందని ప్రతిపక్షాలు ఆరోపణలు
- ఓటర్ల జాబితా సవరణపై ప్రజలు ఏమనుకుంటున్నారనే విషయాన్ని స్వయంగా తెలుసుకోవడానికి ఎన్నికల కమిషన్ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడి

# కొత్త చట్టం అధికారపార్టీకి చుట్టమైతే?

నాగుపామును ఆడించే మంత్రగాడు అదే పాము కాటుకు గురయ్యాడని సామెత. మన రాజకీయ నేతలు చేసే కొన్ని విన్యాసాలు భవిష్యత్తులో వారికే తలనొప్పిగా మారతాయన్నది వారు విస్మరిస్తుంటారు. తాజాగా కేంద్రం తీసుకు వస్తున్న చట్టం కూడా అదే తరహాలో ఉందా అనిపిస్తోంది. వినడానికి మాత్రం ఇది బాగుందే అనిపించవచ్చు. కాని పరిశీలిస్తే ఇందులో ఏదో మతలబు ఉందన్న సంగతి అర్థమవుతుంది. ప్రధాని లేదా ముఖ్యమంత్రి, లేదా మంత్రులు ఎవరైనా ముప్పై రోజులు జైలులో ఉండవలసి వస్తే వారి పదవి ఆటోమాటిక్‌గా పోయే విధంగా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం చట్టం తీసుకువస్తోంది. ఈ చట్టాన్ని సడన్‌గా ఎందుకు తీసుకు వస్తున్నారన్న దానిపై రకరకాల అభిప్రాయాలు ఉన్నాయి. బీజేపీయేతర పక్షాలు ముఖ్యమంత్రులు, మంత్రులను పదవి నుంచి తప్పించి ప్రభుత్వాలను అస్థిర పరచడానికి ఇది ఒక ఆయుధం అవుతుందన్న సందేహాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు. తమ మిత్రపక్షాలలో ఎవరైనా తోక ఝాడిస్తున్నారన్న అనుమానం వచ్చినా వారిపై కూడా ఈ అస్త్రం ప్రయోగించవచ్చన్న అభిప్రాయాన్ని విపక్షాలు వ్యక్తం చేస్తున్నాయి. ప్రత్యేకించి కేంద్రంలో పూర్తి మెజార్టీ లేని నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీహారు ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌లను కట్టడి చేయడానికి కూడా దీన్ని వాడవచ్చని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. ఈ బిల్లుపై టీడీపీ, జేడీ(యూ)లు కూడా మథన పడుతున్నట్లుగా కనిపిస్తుంది. ఈ చట్టాన్ని కేంద్రం చిత్తశుద్ధితోనే చేస్తుంటే ఎవరికి అభ్యంతరం ఉండదు. కాని మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటీవలికాలంలో పెడదోరణులు ప్రబలిపోయాయి. తమ ప్రత్యర్థులను ఎలాగైనా అణచివేయాలని, తద్వారా శాశ్వతంగా తామే అధికారంలో ఉండాలన్న తాపత్రాయం మన నాయకులలో అధికంగా కనిపిస్తోంది. ప్రజాస్వామ్య యుతంగా ఎంతకాలం పాలనలో ఉన్నా ఫర్వాలేదు. అలా కాకుండా నియంతృత్వ ధోరణిలో వ్యవహరిస్తుండడమే ఇబ్బందిగా మారుతోంది. గతంలో యూపీఏ ప్రభుత్వ హయాంలో న్యాయస్థానం ఒక తీర్పు ఇచ్చింది. ఎవరైనా ప్రజాప్రతినిధి రెండేళ్లు జైలు శిక్షకు గురైతే వెంటనే అతను పదవికి అనర్హుడవుతాయన్నది దాని సారాంశం. దానివల్ల అనర్థాలు రావచ్చని తలంచిన మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ఆ తీర్పును రివర్స్ చేస్తూ ఒక ఆర్డినెన్స్ తీసుకు వచ్చింది. కానీ అప్పట్లో రాహుల్ గాంధీ అవగాహనా రాహిత్యంతో ఆ ఆర్డినెన్స్ కాపీని బహిరంగంగానే చించివేశారు. ఒక రకంగా ఇది తన ప్రభుత్వాన్ని తానే అవమానించుకున్నట్లు కాదా! పైగా ఆనాటి ప్రదాని మన్మోహన్ సింగ్ పై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవు. అలాంటి వ్యక్తి నేతృత్వంలో వచ్చిన ఆ ఆర్డినెన్స్ పూర్వాపరాలు ఆలోచించకుండా అనుచితంగా ప్రవర్తించడంతో ఆ తీర్పు అమలులోనే ఉంది. దాని ఫలితంగా కొందరు తమ పదవులు కోల్పోయారు. ఉదాహరణకు లాలూ ప్రసాద్ యాదవ్‌కు శిక్ష పడడంతో రాజ్యసభ సభ పదవి పోయింది. ఆ తర్వాత కాలంలో రాహుల్ గాంధీనే ఒక కేసులో రెండేళ్లకు పైగా శిక్షకు గురి కావడం, ఆ తర్వాత ఆయన లోక్‌సభ సభ్యత్వం రద్దు కావడం జరిగిపోయింది. తదుపరి ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లి పునరుద్ధరించుకోగలిగారు. అది వేరే సంగతి. రాహుల్ ఈ ఉదంతంలో తాను చేసిన తప్పుకు తానే బలైనట్లే కదా! ఇప్పుడు బీజేపీ కూడా అదే తరహా ప్రయోగం చేస్తోందా? ఒకవేళ వేరే ప్రభుత్వం కేంద్రంలో వస్తే ,అప్పుడు ఇదే చట్టం



బీజేపీ ప్రభుత్వాల మెడకు కూడా చుట్టుకునే అవకాశం ఉంటుంది. ఎందుకంటే ఎవరు అధికారంలో ఉంటే వారు సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారన్నది వాస్తవం. ప్రధాని నరేంద్ర మోడీ ఒక సభలో మాట్లాడుతూ నేరగాళ్లు జైలు నుంచి పరిపాలించాలా? అని ప్రశ్నించారు. కొంతకాలం క్రితం ఢిల్లీలో లిక్కర్ స్కామ్ అంటూ హడావుడి చేసి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను, కొందరు మంత్రులను అరెస్టు చేశారు. డిల్లీలో పోలీస్ వ్యవస్థ కేంద్రం చేతిలోనే ఉంటుందన్న సంగతి తెలిసిందే. కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేయకుండా జైలులో ఉంటూనే ప్రభుత్వ విషయాలపై ఆదేశాలు ఇస్తుండేవారు. అలాగే తమిళనాడుకు చెందిన ఒక మంత్రిని ఈడి అరెస్టు చేసింది. ఆయన కూడా పదవికి రాజీనామా చేయకుండా కేబినెట్‌లో కొనసాగారు. ఈ రెండు రాష్ట్రాలు బీజేపీకి అనుకూలంగా లేనివి. ఢిల్లీలో ఎన్నికలకు ముందు ఎలాగైనా ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించాలన్న లక్ష్యంతో బీజేపీ నాయకత్వం లిక్కర్ స్కామ్ పేరుతో కేజ్రీవాల్ ను జైలులో పెట్టిందని అప్పట్లో ప్రతిపక్షం తీవ్రంగా విమర్శించేది. ఇలా కొద్దిమందిని దృష్టిలో ఉంచుకుని ఈ చట్టం తెస్తుండడం కరెక్టేనా అన్న చర్చ ఉంది. నిజంగానే మోడీకి అవినీతి వ్యవహారాలపై చిత్తశుద్ధి ఉంటే ఏపీలో టీడీపీతో పొత్తు ఎలా పెట్టుకున్నారన్న ప్రశ్న వస్తుంది. ఎందుకంటే మోడీని అవినీతిపరుడని, టెర్రరిస్టు అని.. ఇంకా చాలాచాలా మాటలు టీడీపీ అధినేత, 2019 ఎన్నికలకు ముందు కూడా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు విమర్శించేవారు. మోడీ స్వయంగా ఏపీలో ఎన్నికల ప్రచారంలో చంద్రబాబుపై పలు అవినీతి ఆరోపణలు చేశారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నిధులు ఇస్తుంటే చంద్రబాబు దానిని తనకు ఏటీఎం గా మార్చుకున్నారని ఆరోపించారు. ఎన్నికలలో చంద్రబాబు ఓటమి తర్వాత ఆయన పీఎస్ ఇంటిలో ఆదాయపన్ను శాఖ అధికారులు సోదాలు జరపగా వివిధ కాంట్రాక్టు వ్యవహారాలలో రెండువేల కోట్ల అక్రమాలు జరిగాయని తేలినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అదే కాదు. స్కిల్ స్కామ్ లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా అవినీతికి పాల్పడ్డారని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేసింది. అప్పటికే కేంద్రానికి చెందిన ఈడీ అదే కేసులో పలువురిని అరెస్టు చేసింది. చంద్రబాబు వరకు కేసును ఈడీ తీసుకు రాలేదు. ఈలోగా టీడీపీతో మళ్లీ బీజేపీ జత కట్టింది. మరి ఇప్పుడు ఆ ఆరోపణలు సంగతేమిటి? అసలు ఆ కేసులలో నిజానిజాలు ఏమిటి? అన్యాయంగా చంద్రబాబు మీద ఆ ఆరోపణలు చేశారా?లేక వాస్తవం ఉందా? అన్నది ప్రజలకు తెలియనవసరం లేదా? తన ప్రభుత్వ ఓటమి తర్వాత చంద్రబాబు ఈ పరిణామాలను ఊహించే తెలివిగా బీజేపీ పెద్దలతో రాజీ చేసుకున్నారన్నది చాలా మంది భావన. ఆ తర్వాత బతిమలాడి బీజేపీతో పొత్తు కుదుర్చుకున్నారన్నది బహిరంగ రహస్యమే. ఇలాంటివాటి గురించి మోడీ జవాబు ఇచ్చే పరిస్థితి ఉందా? ఇప్పుడు కూడా బీజేపీయేతర పార్టీల ప్రభుత్వాలను ఇరుకున పెట్టడానికి, తమ మిత్రపక్షాలైన టీడీపీ, జేడీ(యూ)లను తమ అదుపులో ఉంచుకోవడానికి ఇలాంటి చట్టం తెస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. దానికి తగినట్లుగానే టీడీపీ లోక్‌సభ పక్ష నేత లావు కృష్ణదేవరాయలు ఈ బిల్లును సమర్థిస్తూనే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, లోపాలను సరిదిద్దాలని, జాయింట్ పార్లమెంటరీ కమిటీలో చర్చ జరుగుతుందని అన్నారు. అంటే ఈ బిల్లుపై వారు లోపల భయపడుతున్నట్లు తెలుస్తూనే ఉంది. జేడీ(యూ) నేత త్యాగి కూడా అదే తరహాలో స్పందించారు. కాంగ్రెస్ చేస్తున్న వ్యాఖ్యలలో నిజం ఉన్నా, లేకపోయినా, చంద్రబాబు విషయంలో బీజేపీ అనుసరించిన ద్వంద్వ విధానం సహజంగానే ఈ సందేహాలకు తావిస్తుంది. ఇండియా కూటమి లోనే అవినీతిపరులు ఉన్నట్లు తమ పక్షంలో ఎవరూ లేనట్లు మోడీ మాట్లాడినా జనం ఎవరూ నమ్మే పరిస్థితి లేదు. బీజేపీ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో అవినీతి ఆరోపణలు వచ్చినా ఎందరిపై కేసులు పెడుతున్నారు? దేశ ప్రధాని మీద కేసు పెట్టే పరిస్థితి ఉందా? అలాగే ముఖ్యమంత్రి మీద కూడా రాష్ట్ర స్థాయిలో కేసులు పెట్టడం తేలిక కాదు. కాకపోతే న్యాయ వ్యవస్థను అడ్డు పెట్టుకుని కేంద్రం లోని అధికార పార్టీ తమ వ్యతిరేక పార్టీల సీఎం లను ఇబ్బంది పెట్టే అవకాశం ఉండవచ్చు. మరో ఉదాహరణ చూద్దాం. దశాబ్దాల కిందట కేంద్రం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తెచ్చింది. అయినా దాని అమలు ఎలా ఉందో చూస్తూనే ఉన్నాం. ఇదే మోడీ ప్రభుత్వం ఇందులో ద్వంద ప్రమాణాలు పాటించడం లేదా? సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి శరద్ యాదవ్ జేడీ(యూ) పార్టీకి దూరం అయ్యారు. ఆ క్రమంలో ఆయనపై అనర్హత వేటు వేయాలని నితీష్ కుమార్ నాయకత్వంలోని జేడీ(యూ) కోరింది. దానిని ఆఘమేఘాల మీద ఆమోదించి అనర్హత వేటు వేసేశారు. తమ ఎంపీ రఘురామ కృష్ణంరాజు ఉల్లంఘనలకు పాల్పడ్డారని, ఆయనను అనర్హుడిని చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ లోక్ సభ స్పీకర్ ను కోరింది. మొత్తం టర్మ్ పూర్తయ్యింది కాని, ఆ పిటిషన్‌ను తేల్చలేదు. ఇంకా పలు ఉదాహరణలు ఇలాంటివి ఉన్నాయి. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? 2014–19 మధ్యకాలంలో ఏపీలో అధికార తెలుగుదేశం పార్టీ 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలను లాక్కోవడమే కాకుండా, వారిలో నలుగురికి మంత్రి పదవులు కూడా కట్టబెట్టింది. అయినా ఆనాటి స్పీకర్ కోడెల శివప్రసాదరావు ఒక్కరిపై కూడా చర్య తీసుకోలేదు. ఇప్పుడు తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పది మంది కాంగ్రెస్‌లోకి ఫిరాయించారు. వారిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ అటు శాసన వ్యవస్థలోను, ఇటు న్యాయ వ్యవస్థలోను పోరాడుతోంది. ఇంతవరకు అదేమీ తేలలేదు. అలాగే అంతకుముందు టర్మ్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పలువురు బీఆర్ఎస్‌లోకి ఫిరాయించారు. వారిపై అప్పటి స్పీకర్ చర్య తీసుకోలేదు. పైగా వారంతా బీఆర్ఎస్‌లో విలీనమైనట్లు ప్రకటించారు. కేంద్రంలోను, వివిధ రాష్ట్రాలలోను పరిస్థితులు ఇలాఉంటే ఇప్పుడు కేంద్రం తీసుకువస్తున్న ఈ కొత్త చట్టం ఎలాంటి దుష్పరిణామాలకు దారి తీస్తుందా అన్న భయం అందరిలో ఉంది

# నేను గాంధీ కుటుంబానికి భక్తుడిని.. క్షమాపణలు చెప్పడానికి సిద్ధం: డీకే శివకుమార్

**బెంగళూరు:** కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ క్షమాపణలకు సిద్ధపడ్డారు. కానీ, ఆ క్షమాపణలు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి కాదని.. నిజంగా ఎవరి మనోభావాలు అయినా దెబ్బతిని ఉంటే చెబుతానని అంటున్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆర్ఎస్ఎస్ గీతాన్ని ఆలపించటం చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై బీజేపీ హర్షం వ్యక్తం చేయగా.. కాంగ్రెస్ నేతలంతా ఆశ్చర్యానికి గురయ్యారు. అయితే ఇదే పని వేరే ఎవరైనా చేసి ఉంటే.. ఈ పాటికి కాంగ్రెస్ చర్యలు తీసుకునే ఉండేదన్న కామెంట్లు బలంగా వినిపించాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై తాజాగా డీకే స్పందించారు. “బీజేపీని విమర్శించేందుకే నేను ఆ పాట పాడాను. కానీ కొందరు దీనిద్వారా రాజకీయ లబ్ధి పొందాలని అనుకుంటున్నారు. ప్రజల్లో గందరగోళం సృష్టించాలని చూస్తున్నారు. నేను ఎవరి మనోభావాలు దెబ్బతీయాలని అనుకోవడం లేదు. ఈ వ్యవహారంతో ఎవరైనా బాధపడిఉంటే.. అందుకు చింతిస్తున్నాను. నేను క్షమాపణలు చెప్తాను. అయితే అవి రాజకీయ ఒత్తిడివల్ల చెప్పే క్షమాపణలు కాదు అని అన్నారాయన. అలాగే గాంధీ కుటుంబం కాంగ్రెస్ పార్టీపై తనకున్న నిబద్ధత తిరుగులేనిదని వ్యాఖ్యానించారు. నేను కాంగ్రెస్ వ్యక్తిగానే జన్మించా.. అలాగే మరణిస్తా. గాంధీ కుటుంబం నాకు దైవంతో సమానం. నేను వారి భక్తుడిని అని స్పష్టం చేశారు. ఇటీవల అసెంబ్లీలో చిన్నస్వామి స్టేడియం



తొక్కిసలాట ఘటనపై చర్చ నడిచింది. ఆ సమయంలో డీకే శివకుమార్ విపక్షాల విమర్శలకు బదులిస్తూ.. ఆర్ఎస్ఎస్ గేయాన్ని ఆలపించారు. ‘నమస్తే సదా వస్తలే మాతృభూమే’ అంటూ ఆయన నోట రావడంతో బీజేపీ సభ్యులు బల్లలు చరుస్తూ మద్దతిచ్చారు. సభ రికార్డుల నుంచి ఈ గీతాన్ని తొలగించరాదంటూ వారు నినదించారు. కాంగ్రెస్ వాళ్లు మాత్రం ఆ పరిణామాన్ని మౌనంగా చూస్తూ ఉండిపోయారు

## వరద ఉగ్రరూపం.. కొట్టుకుపోయిన హైవే

**మనాలీ :** హిమాచల్ ప్రదేశ్‌పై మళ్లీ ప్రకృతి తన ప్రకోపాన్ని చూపించింది. తీవ్ర స్థాయి వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడ్డాయి. భారీ వరదల వల్ల కిరాట్పూర్–మనాలీ జాతీయ హైవేపై నష్టం జరిగింది. దీంతో మండీ, మనాలీ లో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల .. బియాస్ నది ఉప్పొంగుతున్నది. దాని ఉప నదులు కూడా ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో ఎమర్జెన్సీ చర్యలు చేపడుతున్నారు. జాతీయ రహదారి పలు ప్రదేశాల్లో బ్లాక్ అయ్యింది. మనాలీ సమీపంలో ఉన్న బిందు ధంక్ వద్ద బియాస్ నది వరద నీటికి జాతీయ హైవే కొట్టుకుపోయింది. దీంతో పాపులర్ టూరిస్టు కేంద్రానికి రాకపోకలు తెగిపోయాయి. మనాలీలో నది సమీపంలో ఉన్న ఓ హోటల్.. ఆ వరదలో కొట్టుకుపోయింది. మండి, కుల్లు ప్రాంతాల్లో డేంజర్ మార్క్ దాటి నది ప్రవాహిస్తున్నది. లోతట్టు ప్రాంతాల్లో జీవిస్తున్న వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నది. బహంగ్, అలూ గ్రౌండ్ ప్రాంతాల నుంచి జనాలను తరలిస్తున్నారు. మరో 24 గంటల పాటు నది సమీపానికి వెళ్లవద్దు అని టూరిస్టులకు అధికారులు వార్నింగ్ ఇచ్చారు.

### బియాస్ బీభత్సం

బియాస్ నది పొంగిపొర్లుతుండటంతో మనాలిలోని ఒక బహుళ అంతస్తుల హెూటల్, నాలుగు దుకాణాలు కొట్టుకుపోయాయి. మనాలి–లెహ్ హైవే పలు చోట్ల దిగ్బంధంలో చిక్కుకుంది. రోడ్ల కనెక్టివిటీ, విద్యుత్ లేకపోవడంతో వందలాది మంది ప్రజలు పలు ప్రాంతాల్లో ఎక్కడికక్కడే నిలిచిపోయారు. బహంగ్‌లోని రెండంతస్తుల భవనం వరదనీటిలో కొట్టుకుపోగా, రెండు రెస్టారెంట్లు, రెండు దుకాణాలు కుప్పకూలాయి. పలు ప్రాంతాల్లో భారీగా ఆస్తినష్టం జరిగింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. లోడింగ్‌తో ఉన్న హెవీ–డ్యూటీ ట్రక్ వరదనీటిలో కొట్టుకుపోయింది. ఇంతవరకూ వాహనం జాడ కనిపించలేదని చెబుతున్నారు. కులు–మనాలి మధ్య హైవే స్ట్రెచ్‌లు కొట్టుకుపోవడంతో లెహ్–మనాలి హైవేలో రాకపోకలను నిలిపివేశారు. బియాస్ నదిలో నీటిమట్టం ఆకస్మికంగా పెరగడంతో పత్లికుహాల్‌లోని పలు ఇళ్లలోకి వరదనీరు వచ్చి చేరింది. ఒక ఫ్యాక్టరీలోని వస్తువులన్నీ కొట్టుకుపోయాయి.

## బిహార్ ‘ఓట్ల చోరీ’ విమర్శలు.. ప్రజాభిప్రాయం కోరనున్న ఈసీ

**ఇంటర్నెట్ డెస్క్:** కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సర్కారు ఎన్నికల సంఘం తో కుమ్మక్కై బిహార్ ప్రజల ఓట్లను దొంగిలించే ప్రయత్నాలు చేస్తోందని ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. తాము చేపట్టిన బిహార్ ఓటర్ల జాబితా




సవరణకు సంబంధించిన వివిధ అంశాలపై తమ అభిప్రాయం తెలపాలని రాష్ట్ర ప్రజలను కోరేందుకు పోల్‌ప్యానల్ ఐదు ప్రశ్నలను సిద్ధం చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అవి

ఓటర్ల జాబితాలను సవరించి, విస్తృతంగా పరిశీలించాలా?
చనిపోయిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించాలా?
రెండు ప్రాంతాల్లో నమోదైన ఓటర్ల పేర్లను ఒకదగ్గరి నుంచి తొలగించాలా?
ఇతర రాష్ట్రాల్లో స్థిరపడిన ఓటర్లను జాబితా నుంచి మినహాయించాలా?
విదేశీయులు, ఇతర రాష్ట్రాల ప్రజల ఓటు హక్కును తిరస్కరించాలా?

ఈ ప్రశ్నల ఆధారంగా బిహార్ వ్యాప్తంగా సర్వే చేసి ఓటర్ల జాబితా సవరణపై ప్రజలు ఏమనుకుంటున్నారనే విషయాన్ని స్వయంగా తెలుసుకోవడానికి ఎన్నికల కమిషన్ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అనంతరం ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై తగిన సమాధానం చెప్పేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బిహార్‌లో ఓటరు జాబితా నుంచి దాదాపు 65 లక్షల మంది ఓటర్లను తొలగించామని పేర్కొంటూ ఈసీ ఇటీవల ముసాయిదా విడుదల చేసింది. ఓటర్ల జాబితాలో అక్రమాలు చోటుచేసుకున్నాయంటూ విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. గుజరాత్ వ్యక్తులు బిహార్‌లో ఓటర్లుగా మారుతున్నారని, ప్రాణాలతో ఉన్న వారిని చనిపోయినట్లుగా పేర్కొంటూ వారిని జాబితా నుంచి తొలగిస్తున్నారని పేర్కొన్నాయి. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు సుప్రీం కోర్టులో పిటిషన్లు వేశాయి. వీటిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను వెల్లడించాలని ఈసీకి సూచించింది.

## గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ:** గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ అంశం కొంత సమస్యాత్మకమనేనని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీం ధర్మాసనం అభిప్రాయంతో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఏకీభవించారు. బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. బిల్లులను 3 నెలల గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించాలంటూ గతంలో జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై దుమారం రేగింది. దీంతో రాష్ట్రపతి దౌపది ముర్ము 12 సందేహాలను లేవనెత్తారు. రాజ్యాంగంలో లేని అధికారాలపై సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఇవ్వగలదని అపెక్స్ కోర్టుకు 12 ప్రశ్నలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ రాశారు. ఈ నేపథ్యంలో సీజెఐ బీఆర్ గవాయ్, న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్‌నాథ్, పీఎస్ నరసింహా, ఏఎస్ చందూర్‌కర్‌తో కూడిన రాజ్యాంగ ధర్మసనం మంగళవారం నాడు విచారణ జరుపుతోంది.

## బీహార్ ఎన్నికలకు ముందే కొత్త అధ్యక్షుడి ఎంపికకు బీజేపీ సన్నాహాలు



బీజేపీ నూతన అధ్యక్షుడి ఎంపికకు ఆ పార్టీ సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే పలు కారణాలతో అధ్యక్షుడి ఎన్నిక ఆలస్యమైంది. కాబట్టి బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీ ప్రకటనకు ముందే నూతన అధ్యక్షుడిని ఎన్నుకోవాలని యోచిస్తోంది. ఆ మేరకు త్వరలో అధికారికంగా ఈ నిర్ణయం వెలువడే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ విషయంలో ఇప్పటికే పార్టీ అగ్రనాయకుల మధ్య సంప్రదింపులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. సెప్టెంబరు 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక తర్వాత నూతన సారథి ఎంపికపై బీజేపీ వేగం పెంచనుందని, ఈ ఎంపికకు సంబంధించి ఇప్పటికే కొంతమంది వ్యక్తుల పేర్లను పార్టీ అధినేతలు పరిశీలించినట్లు సమాచారం. ఈసారి పార్టీ జాతీయ అధ్యక్ష పదవిని మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ ఇటీవల వార్తలు వచ్చాయి. అందులో ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఏపీ బీజేపీ ఎంపీ పురందేశ్వరీతోపాటు పలువురి పేర్లు వినిపించాయి. బీజేపీ కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడానికి సామాజిక సమీకరణాలను కాకుండా పార్టీని బలోపేతం చేయగలిగే నాయకుడిని ఎన్నుకోవడానికే ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది. బీజేపీ సంస్థాగత ఎన్నికలు ప్రతి మూడేళ్లకోసారి జరుగుతుంటాయి. ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా 2019 నుంచి ఆ పదవిలో కొనసాగుతున్నారు. ఆయన రెండో టర్మ్ 2024 జూన్‌తో ముగిసినప్పటికీ.. ప్రస్తుతం ఆయన కేంద్రమంత్రిగా, పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతల్లో కొనసాగుతున్నారు. బీజేపీ నూతన అధ్యక్షుడి ఎన్నిక చేపట్టాలంటే 50 శాతం రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తికావడం తప్పనిసరి. దీనికి ముందు బూత్, మండల, జిల్లా స్థాయిలకు ఎన్నికలు నిర్వహించాలి. అయితే ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ హర్యానా, జార?ండ్, మహారాష్ట్ర, ఢిల్లీల్లో అసెంబ్లీ ఎన్నికలు, ఆ తర్వాత పార్లమెంటు సమావేశాలు ఉండటంతో జాప్యం జరిగింది.

# మట్టి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ

**మహేశ్వరం ఏసిపి జానకిరెడ్డి**
**వైఆర్ పి ఫౌండేషన్,వైష్ణోయ్ గ్రూప్ ఆధ్వర్యంలో మామిడిపల్లి గ్రామంలో మట్టి గణపతి ప్రతిమల పంపిణీ..**

**జల్ పల్లి,ఆగస్టు25(సూర్యరేఖ)** ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని మహేశ్వరం ఏసీపీ జానకి రెడ్డి అన్నారు. వినాయక చవితి పురస్కరించుకొని సోమవారం మామిడిపల్లి దాసాంజనేయ స్వామి ఆలయం వద్ద వైఆర్ పి ఫౌండేషన్ చైర్మన్ యేలిశాల రవిప్రసాద్,వైష్ణోయ్ గ్రూప్ చైర్మన్ ఎడ్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి గణపతి ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మహేశ్వరం ఏసిపి జానకిరెడ్డి, పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి పాల్గొని గ్రామ ప్రజలకు గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపి జానకి రెడ్డి మాట్లాడుతూ... వినాయక చవితి సందర్భంగా ప్రజలందరూ మట్టి గణపతులను పూజిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు.మంచి ఆలోచనతో పేద ప్రజలకు సేవలందిస్తున్న వైఆర్ పి ఫౌండేషన్,వైష్ణోయ్ గ్రూప్ సంస్థకు అభినందనలు తెలిపారు.అనంతరం ఎడ్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ...వైఆర్ పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో




పేద ప్రజలకు సేవలు అందిస్తూ,గత ఎనిమిది సంవత్సరాల నుండి ఫౌండేషన్ ద్వారా పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్నామన్నారు.హైదరాబాద్,నల్గొండ జిల్లాలలో పదివేల మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశామని,అందులో భాగంగా మామిడిపల్లి గ్రామంలో వెయ్యి మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశామన్నారు.ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి ప్రకృతిని కాపాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎడ్ల వాసుదేవారెడ్డి ఎడ్ల రఘువీరా రెడ్డి,మాజీ కార్పొరేటర్లు యాతం పవన్ కుమార్ యాదవ్ సుక్క శివకుమార్ గ్రామస్తులు నందీశ్వర్, భాస్కర్ రెడ్డి,జగన్నాథ్ రెడ్డి,రంగనాథ్,శ్రీనివాస్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి,లాల్ రాజుగౌడ్,ఈరంకి రాజుగౌడ్, దిలీప్,కోట్ల వెంకటేష్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

**కొల్చారం మండల బీఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు**



**కొల్చారం,ఆగస్టు26(సూర్యరేఖ)** కొల్చారం మండలంలోని ప్రజలందరికి విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన కొల్చారం మండలం బీఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షుడు తుంకలపల్లి సంతోష్ రావు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అధికారులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతున్నానని సంతోష్ రావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గణపతి నవరాత్రుల ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు.ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు అందరూ మట్టితో తయారుచేసిన విగ్రహాలను వినియోగించాలని విజ్ఞప్తి చేశారు.దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు గణేష్ ని ఆశీస్సుల కోసం పూజలు చేస్తారు ప్రతి కొత్త పనిలో పూజా సమయంలో ముందుగా వినాయకుడికి పూజిస్తారని కొల్చారం మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పటాన్ చెరులో ఉచిత గణపతి విగ్రహాల పంపిణీ

**సంగారెడ్డి :** పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గాంధీ పార్క్ సమీపంలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు వినాయక ప్రతిమలను పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ తప్పనిసరిగా మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని విజ్ఞప్తి చేశారు. పర్యావరణహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా చెరువులను కాలుష్యం నుండి కాపాడుకోవచ్చని తెలి పారు. అనంతరం నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి పర్వదిన శుభాకాం క్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## జల్ పల్లి బిజెపి నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక

**ఎన్నికైన ప్రతి ఒక్కరు హిందూధర్మ పరిరక్షణ కోసం పనిచేస్తూ,పార్టీ బలోపేతానికి కృషి చేయాలి..**
**జల్ పల్లి బిజెపి అధ్యక్షులు మనోజ్ కుమార్**

**జల్ పల్లి,ఆగస్టు25(సూర్యరేఖ)** జల్ పల్లి మున్సిపాలిటీలో బిజెపి నూతన కార్యవర్గ కమిటీ సభ్యులను రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజుభూపాల్ గౌడ్ ఎన్నిక చేశారు. ఎన్నికైన వారికి జల్ పల్లి బిజెపి అధ్యక్షులు మనోజ్ కుమార్ శుభాకాంక్షలు తెలుపుతూ,వారి పేర్లను ప్రకటించారు. జల్ పల్లి బిజెపి ఉపాధ్యక్షులుగా పెబ్బేటి నాగార్జున, ఎం.శ్రీకాంత్ గౌడ్, సుమిత్,ఆకాష్ సింగ్,ప్రధాన కార్యదర్శిగా ఏ.సంతోష్ జి.శ్రీకాంత్ కార్యదర్శులుగా షేర్ సింగ్, జి.ఆకాష్ జి.జ్ఞానేశ్వర్ బిరదారి, శివరంజని కోశాధికారిగా ఏ.లావణ్య సభ్యులుగా పి. పద్మ సునీల్ శర్మ కె.జ్యోతి కె.శ్రీనివాస్ పి.శ్రవణ్, రాహుల్ వర్మ ఏ.రమేష్, బి.రాకేష్ పవన్,ముఖేష్ అంబాదాస్ చంద్రశేఖర్ సాయికుమార్,కిషోర్ అనురాగ్ అఖిల్ నరేష్ అరుణ్,మల్లేష్,మహేష్



నరేష్ శ్రీకాంత్ మయూర్,మహేందర్,పద్మ,లు ఎన్నికయ్యారు. జల్ పల్లి బిజెపి కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన ప్రతి ఒక్కరు ధర్మం కోసం పనిచేస్తూ,పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బిజెపి అధ్యక్షులు మనోజ్ కుమార్ సూచించారు.

## బాలాపూర్ గణేష్ మండపం వద్ద భారీ బందోబస్తు

**రోడ్డు మార్గంలోని ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ సునీతరెడ్డి,ఏసీబీ జానకిరెడ్డి**

**జల్ పల్లి,ఆగస్టు25(సూర్యరేఖ)** గణేష్ ఉత్సవాలను పునస్కరించుకొని బాలాపూర్ గణేష్ మండపం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని మహేశ్వరం జోన్ డీసీపీ సునీతారెడ్డి తెలిపారు. మంగళవారం ఏసీపీ జానకిరెడ్డి,ఇన్స్ పెక్టర్ సుధాకర్,తో కలసి బాలాపూర్ గణేష్ మండపం వద్ద, బాలాపూర్ కు వచ్చే మార్గాలను పరిశీలించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ...ఇన్స్ పెక్టర్,లు ఎస్ఐలతో పాటు రెండు వందల మంది పోలీస్ సిబ్బందితో బాలాపూర్ గణేష్ వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని బాలాపూర్ కు



వచ్చే అన్ని మార్గాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.బాలాపూర్ గణనాథుని దర్శనానికి వచ్చే భక్తులు,పోలీసులకు నిర్వాహకులకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల బస్తీబాట..

**జల్ పల్లి,ఆగస్టు25(సూర్యరేఖ)** జల్ పల్లి మున్సిపాలిటీ వాది ఏముస్తఫా ప్రాంతంలో మంగళవారం విద్యుత్ అధికారులు బస్తీబాట కార్యక్రమం నిర్వహించారు.కందుకూరు డిఈ గోపాలకృష్ణ, ఏఈ ఎల్.వి.సత్యనారాయణ,జల్ పల్లి బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షులు షేక్ అఫ్జల్,విద్యుత్ సిబ్బందితో కలిసి పహాడిషరీఫ్ సెక్షన్ జల్ పల్లి మున్సిపాలిటీ,వాదిఏముస్తఫా బస్తీలో పర్యటించారు.అక్కడున్న ప్రజలను విద్యుత్ వినియోగంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకొని,విద్యుత్ వినియోగంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించేలా కృషి చేస్తామని అన్నారు.



ప్రతి వారం కాలనీ,బస్తీలలో పర్యటించి,విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.అలాగే విద్యుత్ స్తంభాలకు అనుమతి లేకుండా ఉన్న కేబుల్,ఇంటర్నెట్ వైర్లు తొలగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలి :

**శాంతిభద్రతలకు విఘూతం కలగకుండా చూడాలి..**
**డీసీపీ చింతమనేని శ్రీనివాస్**

**రాజేంద్రనగర్,ఆగస్టు26(సూర్యరేఖ)** గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం నిర్వహించిన సమావేశాల్లో వారు వేర్వేరుగా మాట్లాడుతూ గణపతి మండపాల ఏర్పాటుకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు.మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఐబి ప్యాలెస్ లో ఉత్సవాల కమిటీ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డిసిపి చింతమనేని శ్రీనివాస్ మాట్లాడుతూ...గణేశ్ మండపాల ఏర్పాటు,నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోర్టల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలు తప్పక పాటించాలన్నారు.గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదేనని స్పష్టం చేశారు.రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలన్నారు.మండపాల వద్ద డీజేలు ఏర్పాటు చేయరాదన్నారు. గణేష్ మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ వైర్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు.విద్యుత్ తీగలను సరిచేసే విధంగా విద్యుత్శాఖ వారితో సమన్వయం చేసుకోవాలని సూచించారు.భక్తి శ్రద్ధలతో నిమజ్జనం ఊరేగింపు జరుపుకునేందుకు అన్ని కమిటీల సభ్యులు పోలీసుశాఖకు సహకరించాలని కోరారు.గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలు తప్పక పాటించాలన్నారు.గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదేనని స్పష్టం చేశారు.ప్రతి మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల సూచించారు.నిర్దేశించిన సమయనికి నిమజ్జనం పూర్తి చేయాలన్నారు. గణేశ్ నిమజ్జనం వరకు పోలీసులు,రెవెన్యూ, విద్యుత్ అధికారులు జాగ్రత్తగా ఉండి,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్,సిఐలు నరేందర్ నాగేశ్వరరావు,రాజేంద్రనగర్ సర్కిల్ ఉత్సవాల కమిటీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్,మ్యాడం రామేశ్వరరావు,కొమరయ్య,మల్లారెడ్డి,మల్లేష్ యాదవ్,మధుసూదన్,సందీప్ ముదిరాజ్ బాబురావు విజయ్ కుమార్ ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం :

**రాజేంద్రనగర్ సర్కిల్ ఉత్సవాల కమిటీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్**



**రాజేంద్రనగర్,ఆగస్టు26 (సూర్యరేఖ)** ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నీటి కాలుష్యానికి, జీవవైవిధ్య నాశనానికి దారితీస్తాయని,ప్రతిఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజిద్దామని రాజేంద్రనగర్ సర్కిల్ ఉత్సవాల కమిటీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ పిలుపునిచ్చారు. మంగళవారం రాజేంద్రనగర్లోని ఆయన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మట్టి వినాయకుల ప్రాధనతను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...గణేశ్ ఉత్సవాలు ఆనందోత్సాహాలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనందరిపై ఉందన్నారు.పర్యావరణానికి హాని కలిగించకుండా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించాలన్నారు.ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా భక్తిని కాపాడుతూ భవిష్యత్ తరాలకు శుభ్రమైన ప్రకృతిని అందించగలమని చెప్పారు. మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్నికాపాడాలని పిలుపునిచ్చారు.రోజు ఇండ్లలో గణపతులను పెట్టుకుని పూజించే భక్తులు మట్టి గణపతులను తీసుకువెళ్లాల్సిందిగా కోరారు.మట్టి గణపతిని పూజించడం వలన పర్యావరణానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని కృత్రిమ రంగులతో తయారుచేసిన గణపతులను చెరువులో వేయడం వలన నీటి కాలుష్యం ఏర్పడుతుందన్నారు.నీటిలో ఉండే జీవరాశులు మృతి చెందే అవకాశం ఉంది. అందువల్లే మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్తో రూపొందించిన వినాయక విగ్రహాలతో నీరు,నేల కలుషితం అవుతుందన్నారు.

## మున్సిపల్ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం..



**జల్ పల్లి,ఆగస్టు25(సూర్యరేఖ)** జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో కామాటి యంజాల అశోక్ కుమార్ కార్మికుడిగా విధులు నిర్వహిస్తూ, అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడు కామాటి యంజాల అశోక్ కుమార్ కుటుంబ సభ్యులకు జల్ పల్లి 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ప్రశాంతి శ్రీధర్ గౌడ్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ బిజెపి అధ్యక్షులు మనోజ్ కుమార్,చింతకింది ప్రవీణ్ ఉన్నారు.

# మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నేర సమీక్ష సమావేశం






జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు

**రామాయంపేట,ఆగస్టు26(సూర్యరేఖ)** మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నెలవారీ నేర సమీక్ష సమావేశం జరిగింది.సమావేశంలో అదనపు ఎస్పీ,డీఎస్పీలు,సీఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా వ్యాప్తంగా నేరాల పరిస్థితి, శాంతిభద్రతల పర్యవేక్షణ,పెండింగ్ కేసుల పరిష్కారం వంటి అంశాలపై సమీక్షించి పోలీస్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.విగ్రహాల ప్రతిష్ఠాపన నుండి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.నిమజ్జన ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసి,ఉత్సవ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.గ్రేవ్ కేసులు వేగంగా,నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని ఎస్పీ ఆదేశించారు.కేసుల దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పద్ధతులు సీసీ కెమెరా ఫుటేజ్,ఫోరెన్సిక్ సాక్ష్యాలు, వినియోగించాలని సూచించారు.ముఖ్యంగా మహిళలు,పిల్లలపై నేరాల దర్యాప్తు వేగవంతం చేసి, కోర్టుల్లో చార్జ్ షీట్లు సమయానికి సమర్పించి కన్విక్షన్ రేట్ పెంచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎస్ హెచ్ ఓలుగా విధులు నిర్వహిస్తున్న ఎస్సైలు, ఇన్‌స్పెక్టర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను పరిశుభ్రంగా ఉంచాలని,కేసుల రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. నమోదైన అన్ని కేసులను సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేయాలి.

**పెండింగ్‌లో ఉన్న కేసులను సమీక్షించి త్వరగా పరిష్కరించాలి..**

**రౌడీ షీటర్లు,హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలి..**

పాఠశాలలు,కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,వాహన తనిఖీలను క్రమం తప్పకుండా నిర్వహించాలని తెలిపారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,వాటి ద్వారా నేరాలను అరికట్టడం మరియు నేరస్థులను త్వరగా గుర్తించడం సాధ్యమవుతుందని ఎస్పీ తెలిపారు. సమావేశంలో అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, డీఎస్పీలు,డి.ప్రసన్న కుమార్,నరేందర్ గౌడ్, సుభాష్ చంద్రబోస్,సీఐలు ఎస్సైలు,తదితర అధికారులు పాల్గొన్నారు.

# దేవాపూర్‌లో ఎమ్మెల్యే గడ్డం వినోద్‌తో భారీ బైక్ ర్యాలీ

**బెల్లంపల్లి,ఆగస్టు26(సూర్య రేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండలం దేవాపూర్ కార్మిక సంఘం యూనియన్ ఎన్నికల ప్రచారం సందర్భంగా దేవాపూర్ సిమెంట్ ఫ్యాక్టరీ పరిసరాల్లో నిర్వహించిన బారీ బైక్ ర్యాలీకి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి హాజరై కార్యక్రమాన్ని మహోత్సవంలా మార్చారు. వేలాది మంది కార్మికులు కార్యకర్తలు స్థానిక ప్రజలు గడ్డం వినోద్ ని చూసేందుకు తరలివచ్చి ఘన స్వాగతం పలికారు.ర్యాలీ మొత్తం ప్రాంతంలో జైకారాలు,నినాదాలతో మారుమ్రోగింది.ప్రజానాయకుడు గడ్డం వినోద్ సాధారణ కార్మికుడి నుండి సమస్యలు పరిష్కరించే వరకు ప్రతి దశలో ప్రజలతో ఉండే నాయకుడిగా గడ్డం వినోద్ పేరొందారని కార్మికులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఫ్యాక్టరీ కార్మికుల హక్కుల కోసం పోరాడిన వినోద్ కృషిని స్మరించుకుంటూ,తమ హక్కుల కోసం నిలబడే నిజమైన అండగా ఉన్న ఎమ్మెల్యే వినోద్ అని కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.





**భవిష్యత్తుకు మార్గదర్శి...**

భారీ బైక్ ర్యాలీ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కార్మికులు బలపడితేనే సమాజం బలపడుతుందన్నారు.వారి అభ్యున్నతికి సంక్షేమానికి నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని.విక్రమ్ రావు విజయం కార్మికుల గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.

**ర్యాలీకి విశేష స్పందన..**

మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ నాయకత్వంలో బెల్లంపల్లి నుండి భారీగా కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. వారి ఉత్సాహం,నినాదాలు ఎమ్మెల్యేకు చూపిన అభిమానంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.గ్రామీణ కార్మికులు మహిళలు,యువత పెద్ద సంఖ్యలో హాజరై గడ్డం వినోద్ నాయకత్వంపై గట్టి నమ్మకం ఉంచారు. రాబోయే ఎన్నికల్లో ఆయనకు మరింత బలమైన మద్దతు లభిస్తుందని స్థానికులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# బెల్లంపల్లి కాంగ్రెస్ శ్రేణుల భారీ బైక్ ర్యాలీ







**బెల్లంపల్లి,ఆగస్టు26(సూర్య రేఖ)** కాసిపేట మండలం దేవాపూర్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఈ నెల 29న జరగనున్న కార్మిక సంఘం యూనియన్ ఎన్నికల ప్రచారానికి బెల్లంపల్లి కాంగ్రెస్ శ్రేణులు విశేషంగా పాల్గొన్నారు.ఎమ్మెల్యే గడ్డం వినోద్ బలపరిచిన అభ్యర్థి విక్రమ్ రావుకు మద్దతుగా మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ నాయకత్వంలో 13 వ వార్డు నుంచి 40 మంది కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీతో ఫ్యాక్టరీకి బయలుదేరారు.బండి ప్రభాకర్ నడిపిన ఈ ర్యాలీతో కాంగ్రెస్ కార్యకర్తలలో కొత్త ఉత్సాహం నింపబడింది. స్థానిక కార్యకర్తలు మాట్లాడుతూ..ప్రభాకర్ ఎల్లప్పుడూ పార్టీ కోసం కష్టపడుతూ ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్నారు.ఆయన మార్గదర్శక త్వంలో విక్రమ్ రావును తప్పక మెజారిటీతో గెలిపిస్తాం అని పేర్కొన్నారు.

## మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు....

సీనియర్ నాయకుడు ముత్యం ప్రవీణ్ కుమార్





**కొల్చారం,ఆగస్టు26(సూర్య రేఖ):** కొల్చారం మండలంలోని ప్రజలం దరికీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్ల వేళలా ఉండాలని కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణపతి నవరాత్రుల ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు.ప్రజలు సుఖసంతో షాలతో ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు అందరూ మట్టితో తయారు చేసిన విగ్రహాలను వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు గణేష్ ని ఆశీస్సుల కోసం పూజలు చేస్తారు ప్రతి కొత్త పనిలో పూజా సమయంలో ముందుగా వినాయకుడికి పూజిస్తారని కొల్చారం మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉలుకు పలుకు లేని యూరియా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగం

**ముస్తాబాద్,ఆగస్టు27(సూర్య రేఖ):** రైతు లేనిదే రాజ్యము లేదంటారు కానీ అలాంటి రైతుకే సమస్య వచ్చిపడింది.యూరియా లేక గత మాసం నుంచి రైతులు బిక్కుబిక్కుమంటున్నారు.కరువు అంటే తెలియని రైతుకు నేడు యూరియా కొరత వల్ల రైతులకు నిజమైన కరువు ఏర్పడిందని చెప్పవచ్చు,ఇప్పటి వరకు ఎన్నో ప్రభుత్వాలు మారాయి.ఇలాంటి యూరియా కొరత సమస్యలు ఎన్నడూ రాలేదని మండల రైతులు వాపోతున్నారు.ఇక మొదటి విడతలో చల్లడానికే యూరియా లేదు,ఇప్పుడు రెండో విడతలో చల్లడానికి యూరియా లేదు,వచ్చిన బస్తాలను కార్డుకు ఒకటి చొప్పున అందిస్తే రైతులకు యూరియా సరిపోదు,ఇలా చేస్తే రైతులకు యూరియా సరిపోక సరైన దిగుబడి రాదు,దిగుబడి రాక రైతుల ఆత్మహత్యలు జరుగుతాయి.దీనివల్ల ప్రభుత్వము విఫలం అవుతుందని మండల రైతులు చర్చింకుంటున్నారు.

## జగద్గురు డాక్టర్ గంగా దేవి మాతా సేవలో ప్రభు పూజారి..



**నాంపల్లి,ఆగస్టు26(సూర్యరేఖ)** జియాగూడ బాసవ మండపంలో జరిగిన ఆత్యాత్మిక కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాల్గొని పూజ్య శ్రీ మహా జగద్గురు డాక్టర్ గంగాదేవి మాతాను దర్శించుకొని ఆశీర్వాదం తీసుకుంటున్న భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహ కార్యదర్శి ప్రభు పూజారి.

## పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వేపై కారు బోల్తా.. భారీగా ట్రాఫిక్ జామ్

తప్పిన పెను ప్రమాదం..



**రాజేంద్రనగర్,ఆగస్టు26 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ పీవీ ఎక్స్‌ప్రెస్ వేపై పెను ప్రమాదం తప్పింది.ఎక్స్‌ప్రెస్ వేపై వేగంగా దూసుకొచ్చిన కారుఫ్లైఓవర్ పిల్లర్ నంబర్ 212 వద్ద అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తాపడింది.ఆరాంఘర్ నుండి మెహదీపట్నం వైపు వేగంగా వెళ్తున్న మహీంద్రా కారు పిల్లర్ నంబర్ 212 వద్ద అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టి అవతలి రోడ్డులో బోల్తా పడింది.ప్రమాదం జరిగిన సమయంలో కారులో నాంపల్లికి చెందిన డ్రైవర్ మహమ్మద్ కహీల్ (24)తోపాటు మరో వ్యక్తి ఉన్నాడు.ఇద్దరు స్వల్పగాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన సమయంలో అవతలి వైపు రోడ్డులో ఎలాంటి వాహనాలు రాకపోవడంతో ప్రమాదం తప్పింది. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు.ఘటన స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు ఇద్దరు క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు.కారు రోడ్డుకు అడ్డంగా బోల్తా పడటంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు.

# మట్టి వినాయకులను పంపిణీ చేసిన ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,ఆగస్టు26(సూర్యరేఖ)** ఉప్పల్ జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మట్టి గణపతులను ఉప్పల్ లో కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఉప్పల్ లోని వెంకటేశ్వర టెంపుల్ కమాన్ వద్ద గురువారం గణపతులను రజితపరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. భక్తిశ్రద్ధలతో మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్,ఈగ ఆంజనేయులు ముదిరాజ్ తుమ్మల దేవి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి మహంకాళి రాజుముదిరాజ్,మాశెట్టి రాగవేందర్ గుప్తా,కాయ హనుమంత్,బోడిగా మల్లేష్ గౌడ్ తోకట రాజు,కావాలి రాము ముదిరాజ్ రంగుల్లా శేఖర్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన డాక్టర్ మోహన్ నాయక్..



**నిజాంపేట,ఆగస్టు26(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన దండు బాల్ రాజు,అలాగే రజాక్ పల్లి గ్రామానికి చెందిన కంపెరాజు, తిప్పనగుల్ల,కు చెందిన కొండ మల్లేశం,లు ఇటీవల వివిధ కారణాల వల్ల మరణించడంతో బాధిత కుటుంబాలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్,పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున రూ.15వేలు ఆర్థిక సాయంతో పాటు 25 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,పట్టణ అధ్యక్షులు కోమ్మాట బాబు,గరుగుల శ్రీనివాస్, కొమ్మట సుధాకర్ వై.వెంకటేశం,బన్నీ, కనక రాజు మండల యూత్అధ్యక్షులు రామచందర్ నాయక్, రాజు నాయక్ బాబునాయక్,తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం..పర్యావరణాన్ని కాపాడుదాం

నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్



**ఉప్పల్,ఆగస్టు26 (సూర్యరేఖ)** నాచారం డివిజన్ లో ఉచిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పాల్గొని డివిజన్ వాసులకు ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...మట్టి గణపతి మహాగణపతి అన్నారు. మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడదామని అన్నారు. ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రసాయనరంగులతో తయారు చేసిన విగ్రహాలను వాడడంతో పర్యావరణం కాలుష్యం అవుతుందని, అందుచేత ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో బారాస నాయకులు సాయిజెన్ శేఖర్,కట్ట బుచ్చన్న గౌడ్,రామచందర్, శ్రీను,సాయి దేవ్, యాక స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

జమాల్పూర్ బందులాల్



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు26(సూర్యరేఖ)** ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే బాధ్యతగా తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి జమాల్పూర్ బందులాల్ అన్నారు. ఈ సందర్భంగా లంగర్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జమాల్పూర్ బందులాల్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడుపుతూ సంక్షేమ పథకాలన్ని ప్రతి పేదవాడికి అందించడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందంజలో ఉందని తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో ఇందిరమ్మ రాజ్యం,ఇందిరమ్మ ప్రభుత్వం ఎప్పుడు పేదల సంక్షేమం కోసం పరితపిస్తుందని గుర్తు చేశారు. కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ ఇందిరమ్మ ఇల్లు,ఉచిత విద్యుత్తు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉచిత బియ్యం,500లకే గ్యాస్ తదితర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు వచ్చాక గత ప్రభుత్వం విస్మరించిన ప్రజా సంక్షేమాన్ని ఈనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు అందిస్తుందని,గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వాంసకాండగా మార్చి దొరల పాలనను ఈ రాష్ట్రంలో ప్రజలపై రుద్దారని అన్నారు. ఏ ఒక్క సంక్షేమ పథకం పేదవాడికి అందించకుండా 10 ఏళ్ల పాటు కాలయాపన చేసిన గత ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బందులాల్ ప్రజలను కోరారు.

## మెహదీపట్నం బస్టాండ్ వద్ద ఆర్టీసీ బస్సులో అగ్నిప్రమాదం





**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు26(సూర్యరేఖ)** మెహదీపట్నం రైతు బజార్ ఎదురుగా గల బస్టాండ్ వద్ద ఆర్టీసీ బస్సులో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మెహదీపట్నం డిపోకు చెందిన బస్సు మెహదీపట్నంలో ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సు స్టార్ట్ కాకపోవడంతో ప్రయాణికులు దింపి,డ్రైవర్ మరమ్మతులు చేస్తుండగా షార్ట్సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఆ సమయంలో బస్సులో ఎవరూ లేకపోవడం వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా పెను ప్రమాదం తప్పింది.

## రిజిస్ట్రేషన్ కార్యాయలయాన్ని తరలించ వద్దు

**రంగారెడ్డి :** ఇటిగ్రేటెట్ కార్యాలయాల పేరుతో ప్రజలకు అందుబాటులో ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయాలను తరలించవద్దని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి బిఆర్ఆర్ నాయకులతో కలిసి మంచిరెడ్డి కిషన్ రెడ్డి వినతిపత్రం అందజేసారు. ఇబ్రహీంపట్నం రిజిస్ట్రేషన్ కార్యాలయంను మంఖలకు తరలిస్తే ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల, మాడుగుల మండల ప్రజలకు అసౌకర్యలకు గురవుతని, సబ్ రిజిస్ట్రేర్ కార్యాలను తరలింపు నిర్ణయాన్ని ఉపసమరించుకోవాలని మంచిరెడ్డి కిషన్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఫెయిల్ అయిందని, ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారంటిల హమీలు ఎక్కడని ప్రశ్నించారు.

## దేశీయంగా తయారైన ఉత్పత్తులను ఉపయోగిందాం..

విదేశీ వస్తువుల బహిష్కరిధం..

జొన్నాడ నితీష్ రెడ్డి



**నాంపల్లి,హైద్రాబాద్, ఆగస్టు26(సూర్యరేఖ)** విదేశీ వస్తువులపై ఆధార పడటాన్ని తగ్గించుకోవాలని, బదులుగా దేశీయంగా తయారైన ఉత్పత్తులను ఉపయోగించాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపును గౌరవిద్దామని భారతీయ జనతా పార్టీ అనుబంధ బీజెవైఎం లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షుడు జొన్నాడ నితీష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్గంగా నితీష్ రెడ్డి మాట్లాడుతూ...మనం విదేశీ వస్తువులను ఉపయోగించకూడదని దేశీయంగా తయారైన ఉత్పత్తులనుకొని వారిని ప్రోత్సహించాలని ఆయన అన్నారు. వ్యాపారవేత్తలు విదేశీ ఉత్పత్తులను ఎంత లాభదాయకంగా ఉన్నా అమ్మకుండా ఉండాలని ఆయన సూచించారు. భారత దేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మరియు ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారాలనే భారతదేశ లక్ష్యానికి ఇది చాలా ముఖ్యమైనదని ప్రధాని నరేంద్రమోదీ ఆశయాన్ని మనం కలసికట్టిగా ప్రతిజ్ఞపూని నెరవేరుదామని అన్నారు. స్థానికంగా తయారు చేయని మరియు దిగుమతి చేసుకోవలసిన వాటిని మినహాయించి, భారతీయులు దేశీయ ఉత్పత్తులను ఉపయోగించాలని లక్ష్యంగా పెట్టుకోవాలని నితీష్ రెడ్డి తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతిని పూజిద్దాం..

ఉత్తరపల్లి దయానంద్



**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు 26 (సూర్యరేఖ)** కార్వాన్ మార్కండేయ భవనం నందు కార్వాన్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా భారతీయ జనతా పార్టీ అనుబంధ బిజే వైఎం యువ నాయకులు తెలంగాణ హిందూ యువసేన వ్యవస్థాపకుడు,అధ్యక్షుడు ఉత్తరపల్లి దయానంద్ పాల్గొని మట్టి గణపతి విగ్రహాల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...ప్రతీ ఒక్కరూ మట్టి వినాయకులను పూజించినట్టయితే పర్యావరణాన్ని కాపాడినవారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఉత్తరపల్లి కృష్ణ,కార్వాన్ పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలు లావణ్య,నేతలు గుత్తి శ్రీశేలం,అంబటి సంతోష్,సిలివేరి క్రాంతి,తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30న వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఎన్ఆర్ఐ/ఎన్ఆర్ఐ ప్రాయోజిత కోటా,వర్సిటీ-వెస్టర్న్ సిడ్ని యూనివర్సిటీల డ్యూయల్ డిగ్రీ కోర్సులకి వాక్ ఇన్ కౌన్సిలింగ్..



**రాజేంద్రనగర్,ఆగస్టు26 (సూర్యరేఖ)** ఈనెల 30వ తేదీ ఉదయం 10 గంటలకు ఎన్నారై/ ఎన్నారై ప్రాయోజిత కోటా బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్, బీఎస్సీ (ఆనర్స్)కమ్యూనిటీ సైన్స్,బీటెక్ (ఫుడ్ టెక్నాలజీ) బీటెక్ (అగ్రికల్చరల్ ఇంజనీరింగ్) కోర్సులలో సీట్ల భర్తీకి వాక్ ఇన్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్. విద్యాసాగర్ ప్రకటించారు. అదేరోజు మధ్యాహ్నం రెండు గంటలకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీలు సంయుక్తంగా అందిస్తున్న డ్యూయల్ డిగ్రీ కోర్సు బీఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశాల కోసం వాక్ ఇన్ కౌన్సిలింగ్ జరగనుందని రిజిస్ట్రార్ తెలిపారు. రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ విభాగంలో ఈ రెండు కౌన్సెలింగ్ లు నిర్వహించనున్నట్లు డాక్టర్ విద్యాసాగర్ వివరించారు. ఆసక్తిగల అభ్యర్థులు అన్ని ఒరిజినల్ ధృవపత్రాలు మరియు వెబ్ సైట్ లో సూచించిన రుసుమును తీసుకొని కౌన్సిలింగ్ కు హాజరుకావాలని ఆయన సూచించారు. పూర్తి వివరాల కొరకు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ ను సందర్శించగలరని రిజిస్ట్రార్ డాక్టర్. జి.ఇ.సి.హెచ్. విద్యాసాగర్ తెలిపారు.

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి పూర్తి కమిటీ ఎన్నిక..

## ఉప్పల్ శాఖ కన్వీనర్ ఎల్లగొని ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం..

## వివిధ శాఖ అధికారులతో నిమజ్జన కొలను సందర్శించిన ఉత్సవ సమితి ప్రతినిధులు





**ఉప్పల్,ఆగస్టు26(సూర్యరేఖ)** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ శాఖ కన్వీనర్ ఎల్లగొని ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో ఉప్పల్ శాఖ పూర్తి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఉప్పల్ శాఖ కోకన్వీనర్,లు గా వర్కాల రాజేందర్ గౌడ్,చిలుగూరి శ్రీకాంత్,లను ఎన్నుకున్నారు. డివిజన్ ఇంచార్జిగా ఈదులకంటి నవీన్ గౌడ్, జిహెచ్ఎంసి ఇంచార్జ్ రావు,అఖిలేష్ గౌడ్, మీడియా ఇంచార్జిగా దువ్వల రమేష్ వేహికల్ ట్రాన్స్పోర్ట్ శ్రీరామ్ విజయ్,లను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వినాయక నిమజ్జన ఉత్సవ సమితి సభ్యులు,వివిధ శాఖల అధికారులతో సందర్శించారు. ఉప్పల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. భాస్కర్,అడ్మిన్ ఎస్ఐ మాధవరెడ్డి,ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు జిహెచ్ఎంసి ఈ.ఈ.హరిలాల్ వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ భక్తుల కోరిక మేరకు జిహెచ్ఎంసి వినాయక నిమజ్జనం కొలను వద్ద స్వాగత వేదిక స్థలాన్ని సందర్శించి పోలీసు అధికారుల సూచన మేరకు జూడియో ఎదురుగా ఫర్నిచర్ షాప్ ముందు పంచర్ షాప్ పక్కన స్థలాన్ని వారు చూపించడం జరిగింది. అందరి ఆమోదయోగ్యంతో స్వాగత వేదిక స్థలాన్ని ఖరారు చేస్కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి పెద్దలు మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్,రావుల బాలకృష్ణగౌడ్,బొంగు రమేష్ గౌడ్,డాక్టర్ శిల్పారెడ్డి,మార్నెని ఫణిందర్, రెడ్డిగారి దేవేందర్ రెడ్డి,సింగారం కార్తీక్ బోరంపేట మురళి కృష్ణ,తీగ విట్టల్ రావ్,నామ శ్రవణ్,దువ్వల రమేష్ తాళ్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మట్టి గణపతులను పూజించి పర్యావరణం కాపాడుదాం





**కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్**

**ఉప్పల్,ఆగస్టు26(సూర్యరేఖ)** ఉప్పల్ జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో మట్టి వినాయకులను హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మంగళవారం గోఖలేనగర్ లోని శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మట్టి గణపతి మహాగణపతి అన్నారు. మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడదామని అన్నారు. ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రసాయనరంగులతో తయారుచేసిన విగ్రహాలను వాడడంతో పర్యావరణం కాలుష్యం అవుతుందని అందుచేత ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి,దారం వెంకట్ రాజ్ గుప్త,పారుపల్లి హనుమంతరావు జి. హరిబాబు,మట్ట అరవింద్,జైని శ్రీధర్ గుప్త , తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి విగ్రహాల పంపిణీ








**నిజాంపేట,ఆగస్టు26(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో మంగళవారం దాత అవుసూల వెంకటేశం ఆరోగ్యమే మహాభాగ్యం రామాయంపేట లయన్స్ క్లబ్ వారి సౌజన్యంతో మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను గ్రామ ప్రజలందరూ అందించమన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజలు అందించాలని పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మురళీధర్ ఆరోగ్యమే మహాభాగ్యం రామాయంపేట లైన్స్ క్లబ్ సభ్యులు జీడి తిరుపతి గౌడ్,బూరుగుపల్లి శివకుమార్ జిపి స్వామి,లాయర్ భూపతి, సిద్దరాంరెడ్డి అజ్గర్,నాయిని వెంకటేశం,చీకోటి వెంకటేశం,జీడి రాములుగౌడ్,పన్యాల వెంకటరెడ్డి శివ,చంద్రకాంత్ గౌడ్,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడలో జానపద పాట చిత్రీకరణ..



**నిజాంపేట,ఆగస్టు26(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో మంగళవారం జానపద పాట చిత్రీకరించారు. రచయిత,డైరెక్టర్ నాగం పరశురాం మాట్లాడుతూ...నేటి కాలంలో భార్యాభర్తలు వారి మధ్య ప్రేమానురాగాలను ఈ పాట రూపంలో చిత్రీకరించమన్నారు. టెక్నాలజీ పెరిగిన ప్రేమలు తగ్గిపోతున్నాయని,భర్త అవిటివాడు అయితే భార్యాపడే ఆవేదనే ఈ పాటలో చిత్రీకరించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ సౌజన్య,కెమెరామెన్ శివ,వెలుపుల, హీరోయిన్ లాస్య,హీరో సురేష్ బాబు,లు ఉన్నారు.

## జైపాల్ రెడ్డి తండ్రికి ఘనంగా నివాళులర్పించిన ఆకారపు అరుణ్ పటేల్



**ఉప్పల్,ఆగస్టు26(సూర్యరేఖ)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పి.ఏ.జైపాల్ రెడ్డి తండ్రి రామచంద్ర రెడ్డి ఇటీవల మృతి చెందారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని తిరుమలాపూర్ గ్రామంలో ఉన్న వారి కుటుంబాన్ని మంగళవారం ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ మరియు మేడ్చల్ జిల ప్రధాన కార్యదర్శి కిషోర్,లు పరామర్శించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## జోరుగా వినాయక విగ్రహాల విక్రయాలు..




**నిజాంపేట,ఆగస్టు26(సూర్యరేఖ)** మండల కేంద్రంలో గణపతి విగ్రహా విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా చెరువులు నిండుకుండలా ఉండడంతో గ్రామాల్లోని యువకులు పెద్ద విగ్రహాలకే మొగ్గుచూపుతున్నారు. మార్కెట్లో విగ్రహాల ధరలు ఎక్కువగా ఉన్న తగ్గేది లేదంటూ విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు. చిన్న విగ్రహాలను ఇండ్లలో పూజించేందుకు తీసుకెళ్తున్నారు. గ్రామాలలో యువకులు రంగురంగుల హల్లులతో షెడ్లనువేస్తున్నారు.

## గణేష్ మండపాల నిర్వాహకులు ఆన్లైన్ ఫార్ములు పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలి..



**బెల్లంపల్లి,ఆగస్టు26(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని,ఆ దరఖాస్తు కాపీని పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలని ఎస్హెచ్ఓ శ్రీనివాసరావు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇప్పటివరకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసిన మండప నిర్వాహకులు సంబంధిత ధ్రువపత్రాలను మంగళవారం సాయంత్రం 5 గంటల్లోపు పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని తెలిపారు. ప్రజా శాంతి భద్రతల దృష్ట్యా మండప నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించడం అవసరమని ఆయన అన్నారు.

# ఉప్పల్ పి. హెచ్. సి.సూపర్వైజర్ భోగ ప్రకాష్ సేవలు అభినందనీయం





## బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

**ఉప్పల్,ఆగస్టు26(సూర్యరేఖ)** ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సూపర్ వైజర్ గా భోగ ప్రకాష్ సేవలు అభినందనీయమని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు.పదోన్నతిపై ఎక్స్టెన్షన్ ఆఫీసర్ గా వెళుతున్న సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వీడ్కోలు సభ ఏర్పాటు చేయడం జరిగింది.బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పదోన్నతిపై వెళుతున్న భోగ ప్రకాష్ గౌంగిడయ్యలను శాలువాతో సత్కరించి వారి సేవలను కొనియాడారు.ఉప్పల్ పి.హెచ్.సి అంటే భోగ ప్రకాష్ అని ఒక ప్రత్యేక మార్కు వేసుకున్నారని, పార్టీలకు అతీతంగా ఏనాయకులు వచ్చినా సమాన భావంతో చూసే ఏకైక వ్యక్తి అని ఉప్పల్ పిహెచ్సిని తన విశిష్ట పనితనంతో ఎన్నో అవార్డులు ఉప్పల్ పీహెచ్సీకి వచ్చిన విషయంలో,తన కృషి ఎంతో ఉందని కొనియాడారు.ఉప్పల్ పి. హెచ్.సి భోగ ప్రకాష్ ను ఎప్పటికీ మరిచిపోదని తాను ఎక్కడ పనిచేస్తున్న అక్కడ సహ ఉద్యోగులు మంచి మిత్రుని పొందుతారని,వారిని మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే వారిని ఉప్పల్ కి పిలిపించుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని డాక్టర్ సౌసిల్యారాణి,పీహెచ్సీ సిబ్బంది,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ







**బెల్లంపల్లి,ఆగస్టు26(సూర్యరేఖ)** బెల్లంపల్లి కాంట అంబేద్కర్ చౌక్ పరిసర ప్రాంతంలో శ్రీబుగ్గ రాజ రాజేశ్వరస్వామి దేవాలయం ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్ పాండే,కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి,నియోజకవర్గ అధికార ప్రతినిధి బత్తుల రవి ప్రత్యేక అతిథులుగా హాజరై ప్రజలకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... పర్యావరణ హితంగా మట్టి గణేష్ విగ్రహాలే వినియోగించాలని,ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వాడరాదని విజ్ఞప్తి చేశారు.మట్టి విగ్రహాల ద్వారా పర్యావరణ సంరక్షణతో పాటు సంప్రదాయ పూజలు మరింత భక్తిశ్రద్ధలతో కొనసాగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దూడం మహేష్,ముక్తా రాజన్న,బామడ్లపల్లి భరత్, రాజేందర్,దేవాదాయ శాఖ ఈఓ బాపురెడ్డి, అర్చకులు సతీష్ చర్మ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు అంకిత భావంతో పనిచేయాలి..






**డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు**

**మందమర్రి,ఆగస్టు26(సూర్యరేఖ)** నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేయాలని డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్, అధికారులతో కలిసి బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతపై డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు సమీక్షా సమావేశం నిర్వహించారు.అనంతరం కేకే ఓసీపీ,కేకే 5 భూగర్భ గనిని సందర్శించారు. ముందుగా కేకే ఓసీ వ్యూ పాయింట్ నుండి పరిశీలించి,ఓసీ క్వారీలో పని ప్రదేశాలు పరిశీలించడంతో పాటు ఉత్పత్తి, ఉత్పాదకతపై సమీక్షించారు.తదనంతరం కేకే అనంతరం ఏరియాలోని కేకే 5భూగర్భగని లోకి దిగి పని ప్రదేశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులకు ఉత్పత్తి ఉత్పాదకత పెంపొందించడానికి తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు సలహాలు తెలియజేశారు. వర్షాకాలంలో ఉత్పత్తికి విఘాతం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం. విజయ ప్రసాద్,ఏరియా రక్షణ అధికారి భూశంకరయ్య,కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు,కెకె ఓసి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య,పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యామ్ సుందర్,గని మేనేజర్ రామరాజు,ఏరియా సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు డ్రైనేజీ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**రామాయంపేట,ఆగస్టు26 (సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులను టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపాలిటీలోని 11వ వార్డులో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో మంజూరైన నిధులతో పట్టణంలో అన్ని వార్డులలో సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులు చేపట్టామన్నారు.అదేవిధంగా వార్డులలో వాటర్ పైపు లైన్లు పూర్తి చేయడం జరిగిందన్నారు.ఇంటింటికి నల్ల కనెక్షన్ కూడా పట్టణంలో ఇవ్వడం జరుగుతుందన్నారు.అన్ని వార్డులలో అభివృద్ధి పనులు ప్రారంభం చేసి పూర్తి చేస్తామన్నారు.ఎమ్మెల్యే నాయకత్వాన్ని ప్రజలందరు బలపరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యం విద్యుత్ శాఖ వైఫల్యం

**దంతేపల్లిలో విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి..**

**రైతు ఆవేదన**



**రామాయంపేట,ఆగస్టు 26(సూర్యరేఖ)** రామాయంపేట మండలం దంతేపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం పేద రైతు జీవితాన్ని ఛిద్రం చేసింది. గ్రామానికి చెందిన రైతు గొల్ల రమేష్ పొలం వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్‌కు రక్షణ కంచలు లేకపోవడంతో, పాడి గేదె విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది.ఈ ఘటనలో రైతు రమేష్‌కు సుమారు ఒక లక్ష ఇరవై వేల రూపాయల ఆర్థిక నష్టం జరిగింది.గేదె కుటుంబా నికి ప్రధాన జీవనాధారమని,అది కోల్పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆయన తెలిపారు.

**నా జీవనాధారం పోయింది”**

**రైతు రమేష్**

నా జీవనాధారం పోయింది..ఇక కుటుంబాన్ని ఎలా పోషించాలో అర్థం కావడం లేదు.ఈ నష్టం తట్టుకోలేనిది.ప్రభుత్వం తప్పక సహాయం చేయాలి” అంటూ రైతు రమేష్ కన్నీటి పర్యంతమయ్యాడు.

**గ్రామస్తుల ఆగ్రహం..**

ఈ ఘటనపై గ్రామస్తులు తీవ్రంగా మండిపడ్డారు.

“ట్రాన్స్ఫార్మర్లకు రక్షణ కంచెలు లేకపోవడం వల్లే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి.”

“ప్రజల ప్రాణాలు,పశువుల ప్రాణాలు పోతున్నా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు.”

అంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఇప్పటికే ఇలాంటి ఘటనలు..**

దంతేపల్లి పరిసర ప్రాంతాల్లో గతంలోనూ పశువులు విద్యుత్ షాక్‌కు బలైన సంఘటనలు జరిగినప్పటికీ, అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రమాదాలు కొనసాగుతు న్నాయని గ్రామస్తులు గుర్తు చేశారు.గ్రామస్తులు ప్రభుత్వాన్ని ఉద్దేశించి “తక్షణమే ట్రాన్స్ఫార్మర్లకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలి.“బాధిత రైతు గొల్ల రమేష్‌కు తగిన నష్టపరిహారం ప్రభుత్వం అందించాలని గళమెత్తారు.

## కాప్రా డివిజన్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ గా రేగళ్ల సతీష్ రెడ్డి ఎన్నిక..



**ఉప్పల్,ఆగస్టు26(సూర్యరేఖ)** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సెంట్రల్ కమిటీ సెక్రటరీలు నాయిని బుచ్చి రెడ్డి,ఆలే భాస్కర్,అసెంబ్లీ కన్వీనర్ చల్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో కాప్రా డివిజన్ గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ గా రేగళ్ల సతీష్ రెడ్డిని ఏకగ్రీవంగా అఖిలపక్ష నాయకులు ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా రేగళ్ల సతీష్ రెడ్డి మాట్లాడుతూ...నా పైన నమ్మకంతో ఈ పదవి ఇచ్చినటువంటి సీనియర్ ఉత్సవ కమిటీ సభ్యులు, హిందూ బంధువులందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.2022,2024,2025 మూడు పర్యావరణలు కాప్రా కన్వీనర్ గా 2023 కాప్రా ఇన్చార్జిగా భగవంతుడు గణనాథుని సేవలు చేయడం నాఅదృష్టమని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# పేద సగర కుటుంబానికి అండగా నిలిచిన రాష్ట్ర సగర సంఘం



**రామాయంపేట,ఆగస్టు26(సూర్యరేఖ)** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం గొబ్బూరు గ్రామానికి చెందిన లావణ్య కృష్ణ సగర దంపతులు ఇటీవల ఎనిమిది నెలలకే మగబిడ్డకు జన్మనిచ్చారు. ఈ సందర్భంగా తల్లి,బిడ్డ ఆరోగ్య సమస్యల కారణంగా వారిని హైదరాబాద్ గచ్చిబౌలి కిమ్స్ హాస్పిటల్‌లో చేర్పించారు.ఇప్పటికే నాలుగు లక్షల 60 వేల రూపాయలు ఖర్చు చేసిన ఈ కుటుంబానికి, డిశ్చార్జ్ సమయంలో మరో నాలుగున్నర లక్షల బిల్లు హాస్పిటల్ వసూలు చేయగా,ఆర్థికంగా బలహీనమైన ఈ దంపతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తక్షణమే వారు వనపర్తి జిల్లా సగర సంఘాన్ని ఆశ్రయించి తమ సమస్యను వివరించగా,రాష్ట్ర సగర సంఘం ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర ముందుకొచ్చారు.హాస్పిటల్ యాజమాన్యాన్ని సంప్రదించి, పేద కుటుంబ పరిస్థితిని వివరించి, చెల్లించాల్సిన బిల్లును తగ్గించమని విజ్ఞప్తి చేశారు. దాంతో హాస్పిటల్ నాలుగు లక్షల 50 వేల బిల్లును కేవలం ఒక లక్ష 50 వేలకే తగ్గించింది.ఈ విధంగా రాష్ట్ర సగర సంఘం సహకారంతో ఆ దంపతులు పెద్ద భారాన్ని తీరుస్తూ,తమ బిడ్డను సురక్షితంగా ఇంటికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబం రాష్ట్ర సగర సంఘానికి, వనపర్తి జిల్లా సగర సంఘానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సగర వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్దన్ సగర,గ్రేటర్ హైదరాబాద్ యువజన అధ్యక్షులు సీతారాం సగర, వనపర్తి జిల్లా సగర సంఘం నాయకులు చీర్ల నాగస్వామి సగర, వనపర్తి పట్టణ యువజన అధ్యక్షులు చీర్ల మహేష్ సగర,మోడల యాదగిరి సగర తదితరులు పాల్గొన్నారు.

# మంజీరా విద్యాలయంలో ఘనంగా వినాయక చవితి వేడుకల







**రామాయంపేట,ఆగస్టు26(సూర్యరేఖ)** భక్తి శ్రద్ధల మధ్య రామాయంపేటలోని స్థానిక మంజీరా విద్యాలయంలో మంగళవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ఆధ్యాత్మిక చైతన్యం సంప్రదాయాలపై అవగాహన కలిగించే లక్ష్యంతో పాఠశాల వర్గాలు ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపొందించాయి. కార్యక్రమంలో భాగంగా మొదటగా విద్యార్థులకు మట్టితో వినాయక విగ్రహాలను ఎలా తయారు చేయాలో చూపించి,పర్యావరణహితమైన గణనాథ విగ్రహాల ప్రాముఖ్యతను వివరించారు. ఆపై ఉపాధ్యాయులు వినాయక చవితి ప్రాధాన్యం, భాద్రపద మాసంలో వినాయక పూజ జరపడానికి ఉన్న శాస్త్రీయ,ఆధ్యాత్మిక కోణాలను వివరిస్తూ విద్యార్థులకు చక్కని మార్గదర్శకత్వం ఇచ్చారు.ఈ సందర్భంగా వినాయకుని జన్మ రహస్యాలు, “వినాయక చవితి రోజున చంద్రుణ్ని ఎందుకు చూడకూడదు”,“నవరాత్రులు ఎందుకు జరుపుకుంటారు”వంటి అనేక ప్రశ్నలకు సమాధానాలు చెప్పి పిల్లల్లో ఆసక్తి రేకెత్తించారు. ముఖ్యంగా వినాయక పూజలో సమర్పించే 21 పత్రాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు నేరేడు,మారేడు బిల్వం తులసి జిల్లేడు,రాగి,గరిక వంటి ఆకులు మాత్రమే కాకుండా పుష్పాలు పండ్లు వినాయకునికి సమర్పించడంలో ఉన్న శాస్త్రీయ రహస్యాలను స్పష్టంగా తెలియజేశారు. విద్యార్థులకు చరిత్రాత్మక అంశాలను గుర్తుచేసారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుడు బాలగంగాధర్ తిలక్ వినాయక చవితిని ప్రజల్లో ఐక్యతకు ప్రతీకగా, బ్రిటిష్ పాలనలో దాస్యానికి వ్యతిరేకంగా పోరాటానికి వేదికగా మార్చారని. ఆయన ఆచారాన్ని అనుసరించి ప్రతి ఊర్లో వినాయక మండపాలు ఏర్పాటు చేయడం, ప్రతిరోజూ భజనలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం చివరగా అందరూ కలసి సహపంక్తి భోజనం చేయడం వంటి ఆచారాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్, కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు వాసవి,మౌనిక మీనా తదితరులు పాల్గొని పిల్లలకు మార్గదర్శకత్వం అందించారు. విద్యార్థులు ఉత్సాహంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొని వినాయక చవితి ప్రాధాన్యాన్ని అనుభవించారు. విద్యాలయ వర్గాలు మాట్లాడుతూ...“ఇలాంటి ఆధ్యాత్మిక,సాంస్కృతిక వేడుకలు పిల్లల్లో పండుగల వెనుక ఉన్న నిజమైన అర్థాన్ని తెలియజేయడమే కాకుండా సమాజంలో ఐక్యత,పర్యావరణ పరిరక్షణ, పరస్పర సహకారం వంటి విలువలను పెంపొందిస్తాయి” అని అభిప్రాయపడ్డారు.ఈ వేడుకతో విద్యార్థులు గణనాథుని ఆరాధిస్తూ, సంప్రదాయాలను ఆచరిస్తూ,శాస్త్రీయ విశేషాలను తెలుసుకుంటూ ఆనందభరిత వాతావరణంలో పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం..





జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షులు మహేందర్ ముదిరాజ్

**ఉప్పల్,ఆగస్టు26 (సూర్యరేఖ)** జ్యోతిరావు పూలే సేవా సంఘం కార్యాలయంలో మట్టి వినాయకుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. రామంతపూర్ జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్, కార్యదర్శి అనిల్ సాగర్ మట్టి వినాయకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... పర్యావరణానికి హాని కలుగకూడదని,ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాల వలన నీటి కాలుష్యం వాతావరణ కాలుష్యం జరుగుతుందని,ప్రతి ఒక్కరూ మట్టితో చేసిన వినాయక విగ్రహాలని పూజించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు మల్లయ్య సబితా బి.నరసింహ మల్లేష్ యాదవ్ అనురాధ,అలివేలు,శాంతాబాయి, తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి..

షబ్బీర్ అలీ



**కామారెడ్డి,ఆగస్టు26(సూర్యరేఖ)** వినాయకుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరుపై ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అన్నారు మంగళవారం వినాయక మండపాల కోసం తయారు చేయించిన లడ్డూలను కామారెడ్డి జిల్లా కేంద్రంలో పంపిణీ చేశారు.కామారెడ్డి నియోజకవర్గంలో ప్రతిష్టించిన ప్రతి వినాయక మండపానికి లడ్డూలను పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు.కామారెడ్డి జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.గణపతి లడ్డు జ్ఞానం ఆనందం కలుగుతుందని ఆయన అన్నారు.ఈ లడ్డూల పంపిణీ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కార్,యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు ఇలియాస్ అలీ,ఆర్య వైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గంప ప్రసాద్ ప్రసాద్, బిక్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి, ఐరేని సందీప్ కుమార్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల కలెక్టరేట్ ముట్టడి..



**కామారెడ్డి,ఆగస్టు26(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లా రేషన్ డీరాలు మంగళవారం కలెక్టరేట్ ముట్టడికి యత్నించగా పోలీసులు భార్య ప్లేట్లు పెట్టి అడ్డుకున్నారు.రేషన్ బియ్యం పంపిణీ పూర్తయిన తమకు రావలసిన కమిషన్ ఇవ్వలేదని, ఇప్పటికైనా ఇవ్వలని రేషన్ డీలర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లాలో 57 మంది రేషన్ డీలర్లు ఉన్నారని,గత ఐదు నెలల నుంచి ప్రభుత్వం నుంచి రావాల్సిన కమిషనర్ రావడంలేదని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.బియ్యం పంపిణీ అయిపోగానే కమిషన్ వేయాలని ప్రభుత్వ ఉద్యోగులకు మాదిరిగానే ఒకే తప్పులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు గౌరిశెట్టి రాజు,గౌరవాధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్,మల్లారెడ్డి శ్రీనివాసరాజు,సంతోష్, శంకర్,లక్ష్మిరాజ్యం,తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్



**ఉప్పల్,ఆగస్టు26(సూర్యరేఖ)** తెలంగాణ ప్రజలకు,నాచారం డివిజన్ ప్రజలకు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఒక్కరి జీవితంలోని విఘ్నాలను తొలగించి అందరికీ ఆనందం,ఐశ్వర్యం, ఆరోగ్యం ప్రసాదించాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు.గణేశ్ మండపాలలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని కోరారు.ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని,భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## మట్టి గణపతుల పంపిణీ..




**కామారెడ్డి,ఆగస్టు26(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లా అడివి శాఖ అధికారిని నికిత మంగళవారం అడివి శాఖ కార్యాలయంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు.మట్టి గణపతి పూజించి పర్యవరణాన్ని సంరక్షించాలని ఆమె ప్రజలకు సూచించారు.అలాగే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడవి శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం




**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,ఆగస్టు26(సూర్యరేఖ)**నాచారం కాంగ్రెస్ పార్టీ,ఎస్ఎస్ఎస్ యువసేన అద్వర్యంలో మట్టి వినాయకుల పంపిణి కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...**

పర్యావరణానికి హాని కలుగకూడదని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాల వలన నీటి కాలుష్యం వాతావరణ కాలుష్యం జరుగుతుందని ప్రతి ఒక్కరూ మట్టితో చేసిన వినాయక విగ్రహాలని పూజించాలని అన్నారు. మట్టి గణపతి మహా గణపతి అన్నారు. మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడదామని అన్నారు.ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రసాయనరంగులతో తయారుచేసిన విగ్రహాలను వాడడంతో పర్యావరణం కాలుష్యం అవుతుందని అందుచేత ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వసునూరి ప్రకాష్ రెడ్డి,నాచారం మహంకాళి దేవస్థానం చైర్మన్ మెతుకు శ్రీనివాస్ రెడ్డి,నెమలికొండ సునీల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్ని రకాల సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడానికి కృషి

**అంజన్ కుమార్ యాదవ్.**

**నాంపల్లి,హైద్రాబాద్,ఆగస్టు26(సూర్యరేఖ)**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ అన్నారు.షేక్ పేట్ డివిజన్‌లోని జానకి నగర్ లో మంగళవారం సాయంత్రం స్థానిక మైనార్టీ నాయకులతో చాయ్ పే చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంజన్ కుమార్ యాదవ్ హాజరైనారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.బీ ఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేసిందని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పు పథకాలు అందించడానికి కృషి చేస్తుందని వారన్నారు.త్వరలో జరుగనున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అంజన్ కుమార్ యాదవ్ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో నేతలు గౌరీ సతీష్ సత్య నారాయణ,మహమ్మద్ మోహినుద్దీన్ నిజాముద్దీన్,తదితర నాయకులు పాల్గొన్నారు.



# మట్టి వినాయకుణ్ణి పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం




**ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్**

**మందమర్రి,ఆగస్టు26(సూర్యరేఖ)** గణేష్ చతుర్థిని పురస్కరించుకుని సింగరేణి ఉద్యోగులు,పట్టణ ప్రజలు సంప్రదాయం ప్రకారం మట్టి వినాయక ప్రతిమలతో పూజా కార్యక్రమాలు నిర్వహించాలని,తద్వారా తమ వంతుగా పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ పిలుపునిచ్చారు.మంగళవారం మందమర్రి ఏరియాలో స్థానిక సిఈఆర్ క్లబ్ లో ఏరియా జనరల్ మేనేజర్ ఆదేశానుసారం పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ మట్టి వినాయక ప్రతిమలను ఉద్యోగులకు,పట్టణ భక్తులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రంగురంగుల విగ్రహాలతో పర్యావరణానికి జరిగే నష్టాన్ని తగ్గించి, ప్రకృతి ప్రేమికులుగా మట్టి గణపతిని పూజిద్దామని కోరారు.పర్యావరణహిత గనులకు మారుపేరుగా నిలుస్తున్న సింగరేణి సంస్థ,పర్యావరణహితంగా వినాయక చవితి పండుగను తమ ఉద్యోగులు నిర్వహించుకోవాలన్న ఉద్దేశంతో గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి యాజమాన్యం మట్టి వినాయక ప్రతిమలను అందజేస్తుందని తెలిపారు. ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఈ మట్టి ప్రతిమలతో వినాయక చవితిని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన వినాయక ప్రతిమలు నిమజ్జనం అనంతరం చెరువుల్లో జలాశయాలలో జల కాలుష్యానికి కారణం అవుతున్నాయని,దీనిని నివారించాలంటే మట్టి విగ్రహాలతో వినాయకుని పూజా కార్యక్రమాలు జరుపుకోవడం ఎంతో శ్రేయస్కరమని,తద్వారా మన పూర్వీకుల సాంప్రదాయాన్ని తిరిగి కొనసాగించిన వారమవుతామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్,ఏఐటియుసి మందమర్రి ఇన్చార్జి బ్రాంచ్ సెక్రటరీ కంది శ్రీనివాస్ సిఎంఓఏఐ అధ్యక్షులు రమేష్,ఎన్విరాన్మెంటల్ అధికారి వెంకటరెడ్డి, సీనియర్ పర్సనల్ అధికారి శంకర్,ఏఐటీయూసీ యూనియన్ నాయకులు బానయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ ధ్యాన్ చంద్ జన్మదిన సందర్భంగా 2కే రన్



**కామారెడ్డి,ఆగస్టు26(సూర్యరేఖ)**కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం నుండి ఇందిరాగాంధీ స్టేడియం వరకు 2కే రన్ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ ఎస్పీ చైతన్యరెడ్డి,రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వీణ,లు కాగడా వెలిగించి పచ్చ జెండా ఊపి 2కే రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి,జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కామారెడ్డి,అధ్యక్షుడు,డా.జైపాల్ రెడ్డి,సెక్రెటరీ డా. అనిల్ కుమార్,అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు, జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి,హీరాలాల్,ఎస్ జిఎఫ్ కార్యదర్శి,క్రీడా సంఘాల కార్యదర్శులు జిల్లా వ్యాయమ ఉపాధ్యయులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు,ఇతర క్రీడా సంఘం అధ్యక్ష/కార్యదర్శులు,కళాశాల విద్యార్థులు ఆర్మీ శిక్షణ పొందుతున్న యువకులు,సుమారు 100 మంది 2కే రన్ లో పాల్గొన్నారు.

## నవ సేవా సంకల్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి గణనాథ ప్రతిమల పంపిణీ..



**మణికొండ,ఆగస్టు26(సూర్యరేఖ)** మానవసేవే మాధవసేవ అనే లక్ష్యంతో నవ సేవా సంకల్ప ట్రస్ట్ పని చేస్తుందని ట్రస్ట్ అధ్యక్షుడు మణి అన్నారు.నిరంతరం ప్రజాసేవకే అంకితమై,నెలలో ప్రతి రెండో శనివారం ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రోగులకు,వారి సహాయకులకు ఉచితంగా భోజన సదుపాయాలు కల్పిస్తున్నట్లున్న తెలిపారు.నవ సేవా సంకల్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం వినాయక చవితి సందర్భంగా రెండు రోజులు దాదాపు వెయ్యి శ్రీగణేష్ మట్టి విగ్రహాలను మణికొండ నాల్గవ వార్డ్ సర్దార్ పటేల్ పార్క్ లో తానాషానగర్,హుడా కాలనీ,ఎంప్లాయిస్ కాలనీ,భాగ్యనగర్ కాలనీ,క్వార్టర్స్,స్థానిక భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు మాట్లాడుతూ...నవ సేవా సంకల్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగించుకున్నారన్నారు.ప్రతి ఒక్కరూ మట్టి గణనాధున్ని పూజించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అజార్,మహేష్ వాక్ మేట్స్ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ తిప్పరాజు,రమేష్ బాబు,రేణికుంట భాస్కర్,రవి,సుధా రామకృష్ణ,సామాజికవేత్త పెంటా రెడ్డి,వయో వృద్దులు రామానుజం,జీఎస్ఆర్ ప్రభుజీ,సుగుణ రాజు,మీరావలి,గోవర్ధన్ రెడ్డి శంకర్ రావు,జేఎస్ రావు,తానాషా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్,కోశాధికారి వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## గత వారం రోజుల క్రితం మంజీరాలో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం



**కొల్చారం,ఆగస్టు26(సూర్య రేఖ):** గత వారం రోజుల క్రితం చేపల వేటకు వెళ్లి గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యమైంది.ఎనగండ్ల గ్రామానికి చెందిన విషబోయిన దుర్గేష్ (30) మృతదేహం మంగళవారం కొల్చారం మండలం కోనాపూర్ శివారులో మంజీరా నదిలో లభించింది.కొల్చారం ఎస్సై మహమ్మద్ మోయినుద్దీన్,మృతుని బంధువుల కథనం ప్రకారం..ఎనగండ్ల గ్రామానికి చెందిన దుర్గేష్ (30) వారం రోజుల క్రితం గ్రామ శివారులో చేపల వేటకు వెళ్లి మంజీరా నదిలో గల్లంతయ్యాడు.మృతుని బంధువులు గ్రామస్తులు మంజీరాలో వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. మంగళవారం ఉదయం కోనాపూర్ గ్రామానికి రైతులు మంజీరా సమీపంలోని పొలాల వద్దకు వెళ్తుండగా మంజీరా నదిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది.దీంతో వెంటనే కొల్చారం పోలీసులకు సమాచారం అందించారు.ఈ క్రమంలో గత వారం రోజుల క్రితం మంజీరాలో గల్లంతైన దుర్గేష్ కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని దుర్గేష్ మృతదేహంగా గుర్తించారు. మృతునికి భార్య శైలజ,ఇద్దరు కుమారులు వృద్ధులైన తల్లిదండ్రులు చంద్రయ్య దంపతులు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుని తండ్రి చంద్రయ్య ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్సై కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# బెల్లంపల్లిలో మోడీ క్యాంటీన్ ఆధ్వర్యంలో గణపతి విగ్రహాల పంపిణీ





బిజెపి నాయకురాలు న్యాయవాది నల్లుల సంగీత

**బెల్లంపల్లి,ఆగస్టు26(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణ చౌడేశ్వరి చౌరస్తా వద్ద మోడీ క్యాంటీన్ ఆధ్వర్యంలో భక్తులకు గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాలు,అడ్వకేట్ నల్లుల సంగీత పాల్గొని భక్తులకు ఆశీస్సులు అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఈ నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి,మండపాలలో పిల్లలు, పెద్దలు కరెంటు వంటి వాటి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనం రోజున ప్రతీ ఒక్కరూ చట్టపరంగా,క్రమశిక్షణతో ప్రవర్తించాలి,డిజె లాంటి అంశాలలో నియమాలు పాటించడం అవసరం" అని సూచించారు.మోడీ క్యాంటీన్ తరపున గణేశ్ నవరాత్రులు భక్తి,భద్రత, క్రమశిక్షణలతో శోభాయమానంగా సాగాలని ఆకాంక్షలు వ్యక్తం చేశారు.

# ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,ఆగస్టు26(సూర్యరేఖ)** ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు,ల్యాబ్, రిజిస్టర్లు, మందుల నిల్వలు పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రజల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని,వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణతో కలిసి పట్టణంలో అమృత్ 2.0లో భాగంగా చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు.మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా ఇంటింటికి శుద్ధమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని అమృత్ 2.0 ద్వారా అన్ని నివాసాలకు నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ తో కలిసి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశీలించారు.విద్య రంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,ఈ క్రమంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు,ప్రహరీ గోడ అదనపు గదులు ఇతర సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని,విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వంట సమయంలో తాజా కూరగాయలు,నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.పాఠశాలలో పాడైన ఆర్.ఓ ప్లాంట్ స్థానంలో క్రొత్తది ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని తెలిపారు.అనంతరం ఇంటర్మీడియట్ ఎంపిసి విద్యార్థులకు,10వ తరగతి విద్యార్థులకు కలెక్టర్ స్వయంగా పాఠ్యాంశాలు బోధించారు.

# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి చిలుకనగర్ డివిజన్ శాఖ కమిటీ కన్వీనర్ గా సంఘీ స్వామి యాదవ్





**ఉప్పల్,ఆగస్టు26 (సూర్యరేఖ)** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి చిలుకానగర్ డివిజన్ శాఖ కమిటీ కన్వీనర్ గా సంఘీ స్వామి యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కో-కన్వీనర్లుగా తెలంగాణ సంపత్,దాసరి యాదగిరి, ముత్యాల కృష్ణారెడ్డి మోత్కుపల్లి రాజేష్,లను నియమితులయ్యారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి పార్లమెంట్ కో-కన్వీనర్ రెవల్లి రాజు,ఉప్పల్ నియోజకవర్గ ఉత్సవ సమితి కో-కన్వీనర్ పోతగాని గోపాల్ గౌడ్,మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ శర్మ,ఉప్పల్ నియోజకవర్గ మాజీ ఉత్సవ సమితి కోకన్వీనర్ దేవసాని బాలచందర్,లు పాల్గొని కొత్తగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. వినాయక మండప నిర్వాహకులకు ప్రభుత్వ అధికారుల మధ్య ఉత్సవసమితి వారధిగా ఉంటూ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో,శాంతి భద్రతలతో మత సామరస్యాన్ని కాపాడుకుంటూ ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తుందని నాయకులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అజయ్ గుప్తా,మాజీ కన్వీనర్ రామరాజు యాదవ్ పాల్వంచ విఠల్,జోషి,ఆలె నరేంద్ర, భజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ అంగోతు సునీల్ నాయక్, శామీర్పేట్ చంద్రయ్య బోడ విద్యాసాగర్ తిరుపతి సత్యనారాయణ,ఓర్సు శేఖర్, పుప్పాల వెంకటేశ్వర్లు,శ్రీనివాస్ రెడ్డి, పలుగుల యాదగిరి రామచందర్,దర్గ కృష్ణ, తాటికంటి కిరణ్ జెర్రి పోతుల బాలకిషన్ ఉత్సవ సమితి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతల రాజమ్మ కుటుంబానికి బియ్యం అందించిన అయిత పరంజ్యోతి



**చేగుంట,ఆగస్టు26(సూర్యరేఖ)** ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి చింతాల రాజమ్మ అంత్యక్రియలకు ఆర్థిక సహాయం,50 కిలోల బియ్యం అందించారు.పరంజ్యోతి మంచి మనసుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతితో పాటు చింతాల సిద్ధిరాములు,కటిక హరిశంకర్,శిరిగోజి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత నాయిని వెంకట్ గౌడ్ (గజిని)...



**కొల్చారం,ఆగస్టు26 (సూర్య రేఖ):** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కొల్చారం మండల ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని,అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని గణనాథున్ని ఈ సందర్భంగా వెంకట్ గౌడ్ (గజిని) ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో,అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తి శ్రద్ధలతో వినాయకున్ని ప్రార్థించి దేవుని అనుగ్రహం పొందాలని నాయిని వెంకట్ గౌడ్ (గజిని) తెలిపారు.

## వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ నిరంకుశ వైఖరికి నిరసనగా టాసా ప్రతినిధుల ధర్నా..

మెమోలను వెంటనే వెనుకకు తీసుకోవాలి..

తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం (టాసా)ప్రతినిధులు



**రాజేంద్రనగర్,ఆగస్టు26(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్ లర్ నియంత వైఖరిని నిరసిస్తూ తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం (టాసా)ప్రతినిధులు సోమవారం మధ్యాహ్న భోజన సమయంలో విశ్వవిద్యాలయం పరిపాలన భవనం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా టాసా అధ్యక్షుడు పవన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ...వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న శాస్త్రవేత్తలపై వీసీ,రిజిస్ట్రార్,లు కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ యూనివర్సిటీలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై వీసీ దృష్టికి తీసుకురావడం జరిగిందని,ఉద్యోగుల విన్నపాలను పట్టించుకోకుండా కక్ష పూర్వకంగా ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించిన శాస్త్రవేత్తల బృందానికి మెమోలు ఇచ్చారని వెల్లడించారు.ఉద్యోగులకు నష్టం కలిగిస్తున్న స్కోర్ కార్డులో మార్పులు చేయాలనే విషయాన్ని ప్రశ్నించమన్నారు.చాలామంది ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వకుండా నిలిపివేశారన్నారు.ఉద్యోగుల పదవీ విరమణను 65 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్ఫర్ ల పాలసీలో సఖ్యత లేకపోవడం మూలంగా ఆయనకి ఇష్టం వచ్చిన అధికారులను తనకు ఇష్టం వచ్చిన చోట వేస్తున్నారని తెలిపారు. ఉద్యోగులను ట్రాన్స్ఫర్,ల విషయంలో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రశ్నించే గొంతులను తొక్కివేస్తున్నారని మండిపడ్డారు.టాసా ప్రతిదీలకు ఇచ్చిన మెమోలను వెంటనే వెనకకు తీసుకోవాలని లేనిపక్షంలో పరిపాలన భవనం ముందు రాష్ట్రంలోని శాస్త్రవేత్తల బృందం సభ్యులతో ధర్నా కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు.నిరసన కార్యక్రమం సమయంలో వీసీ రిజిస్ట్రార్లు అందుబాటులో లేకపోవడంతో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో టాసా ఉపాధ్యక్షులు కమలాకర్,ప్రధాన కార్యదర్శి సల్లా సౌజన్య,సహాయ కార్యదర్శి పి.రమేష్, కోశాధికారి ప్రశాంత్,సంపత్,వీరన్న,సంధ్యకిషోర్,తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# నానో యూరియా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారైన ఎరువు

**వ్యవసాయ శాఖ అధికారి రాజశేఖర్ గౌడ్**

**రైతులకు నానో యూరియా వాడకంపై అవగాహన..**




**మాసాయిపేట,ఆగస్టు26(సూర్యరేఖ)**నానో యూరియా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేయబడినటువంటి ప్రత్యేక రకమైన ద్రవరూపమైన ఎరువు అన్నారు.దీనివల్ల మొక్కల రంధ్రాల ద్వారా పోషకాలు నేరుగా మొక్కలోకి వెళ్లడం ద్వారా పంటలు దిగుబడిపై గణనీయమైన సానుకూల ప్రభావం చూపే అవకాశం ఉంది. క్షేత్రస్థాయిలో రైతులు మోతాదుకు మించి ముఖ్యంగా రసాయన ఎరువులు అయినటువంటి యూరియాను మోతాదుకు మించి వాడడం ద్వారా నేల కాలుష్యంతో పాటుగా రైతులకు పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయని అదే విధంగా సాంప్రదాయ పద్ధతిలో గుళికల రూపంలో వేసినటువంటి ఎరువుల్లో కేవలం 30 నుంచి 40 శాతం మాత్రమే పంట తీసుకోవడం జరుగుతుందని అన్నారు.మిగతా ఎరువులు వృధాగా పోయే అవకాశం ఉంటుంది.ఈ నానో టెక్నాలజీ ద్వారా తయారు చేసిన నానో యూరియా విధానంలో పత్ర రంధ్రాల ద్వారా నత్రజని ఎరువులు మొక్కలకు 70 నుంచి 80 శాతం సంగ్రహించడం ద్వారా చెరువుల వినియోగ సామర్థ్యం పెరిగి రైతుకు పంట దిగుబడిలో మంచి ప్రభావం చూపుతోందన్నారు. ముఖ్యంగా రైతుకు అతి తక్కువ ఖర్చుతో ఈ ద్రవరూప ఎరువులు వాడడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయన్నారు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై వ్యవసాయ శాఖ ద్వారా క్షేత్రస్థాయిలో విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాసాయి పేట మండల ఏవో రాజశేఖర్ గౌడ్,ఏఈఓ రజిత,రైతులు బాలయ్య దర్శనం,రమేష్,నాగులు అంజయ్య మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చెలరేగుతున్న మట్టి మాఫియా..

## అటవీ శాఖ భూములు,అసైన్డ్ భూములు,ప్రభుత్వ భూములలో అక్రమంగా మట్టి తవ్వకాలు..

## మట్టిని అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్న మట్టి మాఫియా..

## ఎందుకూ పనికిరాకుండా అవుతున్న భూములు..

## చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న రెవెన్యూ శాఖ అధికారులు..







మండలంలోని అటవీశాఖ భూములను మట్టి మాఫియా టార్గెట్ గా చేసుకుని లక్షల రూపాయాలను అక్రమంగా సంపాదిస్తున్నారు. రెవెన్యూ శాఖ అధికారులు గ్రామాలలో ఉండే రాజకీయ నాయకుల అండదండలు,పేదల అవసరాలను ఆసరా చేసుకుని సారవంతమైన నేలలను ఎందుకు పనికిరాకుండా చేస్తున్నారు. మంలడంలోని పోతన్ శేటిపల్లి గ్రామంలో రోజు రోజుకు మట్టి మాఫియా చెలరేగిపోతుంది.

**మాసాయిపేట,ఆగస్టు26(సూర్యరేఖ)** గ్రామాలలో అటవీ శాఖ భూములు కొన్ని ఎకరాలలో ఉన్నాయి.మాసాయిపేట ప్రాంతం రోజు రోజుకు పట్టణీకరణ చెందడంతో వ్యవసాయం తక్కువగా తయారైంది.అటవీశాఖ భూములను మట్టి మాఫియా టార్గెట్ చేసుకుని ఎలాగో ఫారెస్ట్ అధికారులు కన్నెత్తి చూడడం సదరు భూములలో తమ ఇష్టానుసారంగా భూములలో ఉన్న సారవంతమైన మట్టిని జేసీబీలు,హిటాచిల సహాయంతో తవ్వి టిప్పర్లు,ట్రాక్టర్ల ద్వారా భవణ నిర్మాణాలకు,గోదాంల నిర్మాణాలకు ఇతర మట్టి అవసరాల కోసం తరలించి అక్రమ మట్టి దందా జోరుగా సాగిస్తున్నారు.

**అంతా అక్రమం...**

ఎక్కడైనా మట్టి తవ్వకాలు చేయలాంటే మైనింగ్ శాఖా అనుమతులు,స్థానికంగా రెవెన్యూ శాఖ అధికారుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి.మట్టి వ్యాపారస్థులు మాత్రం ఎలాంటి అనుమతులు తీసుకోకుండా తమ అక్రమ వ్యాపారాన్ని మూడు జేసీబీలు ఆరు టిప్పర్లుగా హయిగా సాగిస్తున్నారు.

**రాత్రైతే చాలు..**

మట్టి వ్యాపారులు తమ దందాను అంతా రాత్రి పూట చేస్తున్నారు.గ్రామాలలో అటవీశాఖ,అసైన్ భూములను టార్గెట్ గా చేసుకుని చీకటి పడగానే సదరు భూముల వద్దకు జేసీబీలు హిటాచిలు తరలించి తవ్వకాలు చేస్తున్నారు.వెంట వెంటనే మట్టి తరలించడానికి పదుల సంఖ్యలో టిప్పర్లను ఏర్పాటు చేసి అటవీశాఖ పరిధిలో ఉన్న భూమిలో నుంచి మట్టిని తరలిస్తున్నారు. తెల్లవారుజామున 4 గంటల వరకు తమ పని హయిగా పూర్తి చేస్తూ చీకట్లో వ్యాపారం జోరుగా సాగిస్తున్నారు.ఈ మట్టి వ్యాపారం మండలంలోని పోతన్ శేటిపల్లి గ్రామంలో జోరుగా నడుస్తుంది.

**అందరి అండదండలతో..**

పేరుకు అనధికారికంగా అక్రమ వ్యాపారం చేస్తున్నా అది అందరికి తెలిసి జరుగుతున్న వ్యాపారమే.. చీకటీ వ్యాపారం చేసే వ్యాపారులు పగలంతా తెల్లబట్టలు వేసుకుని తిరిగే పెద్ద మనుషుల ముసుగులు ఉన్నవారే,మొదట ఒక గ్రామంలో వ్యాపారం చేయాలనుకుంటే ఆ వ్యాపారి గ్రామ పెద్ద మనుషలతో మంతనాలు మొదలు పెడుతున్నారు. ఇన్ని టిప్పర్ల మట్టిని తీసుకుంటామని గుడ్ విల్ కింద గ్రామ పెద్ద మనషులకు ఇతం ఇస్తాం..గ్రామంలో బడికి, గుడికి ఇంత ఇస్తాం.మొత్తంగా ఇంత ఇస్తాం అంటూ బేరాలు మొదలు పెట్టి మొదటగా కొంత అడ్వాన్సుగా ఇచ్చి తమ అక్రమ దందా షురూ చేస్తున్నారు.ఎవరికి ముట్టాల్సింది వారికి ముడుతుండటంతో అక్రమమని తెలిసినా ఎవరూ నోరు మెదపరు.అధికారులకు అన్ని తెలిసినా...ఏ గ్రామంలో ఏ వ్యాపారి అక్రమంగా మట్టి తరలిస్తున్నారనే విషయం రెవెన్యూ శాఖా అధికారులకు,అటవీ శాఖ అధికారులకు తెలిసినా వారికి వెళ్ళాల్సిన వాటా వారికి వెళు తుండటంతో వారు అన్ని తెలిసినా కిమ్మనకుండా ఉండిపోతున్నారు.అనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.వింత ఏమిటంటే ఎవరైనా సమాజ హితులు అధికారులకు అక్రమాలపై ఫిర్యాదు చేస్తే మీ ఊరి నుండి ఫలానా వ్యక్తి ఫిర్యాదు చేస్తున్నాడని వారిని మేనేజ్ చేయాలని అక్రమార్కులకు సమాచారం అందిస్తున్నారు. గ్రామ రెవెన్యూ స్థాయి నుండి మండల స్థాయి అధికారి వరకూ పూర్తిగా అండదండలు ఉండ టంతో అక్రమార్కులు అక్రమంగా వ్యాపారాలు చేస్తూ లక్షల రూపాయాలు ఆర్జిస్తున్నారు.

## చేగుంట అంబేద్కర్ సాక్షిగా గ్రామపంచాయతీ నిర్లక్ష్యం





**చేగుంట,ఆగస్టు26(సూర్యరేఖ)** చేగుంట గ్రామ పంచాయతీ దగ్గర నుండి గ్రామాల వరకు పారిశుద్ధ్యం దారుణంగా మారింది.ఎక్కడ చూసినా చెత్త పిచిగడ్డి దర్శనం ఇస్తుంది. చేగుంట పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద చుట్టుపక్కన ఉన్న కాలనీవాసులు బీభత్సంగా చెత్తతో పాటు మద్యం బాటిళ్లు,అంబేద్కర్ విగ్రహం ముందు వేస్తున్నారు.ఈ విషయంపై అనేకసార్లు ఇక్కడ ఉన్న ఆటో డ్రైవర్లు ఎన్నోసార్లు అధికారులకు అంబేద్కర్ విగ్రహం దగ్గర చెత్త వేయనీయకూడదని విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదు.చెత్త,దోమల వల్ల మలేరియా,డెంగ్యూ,జ్వరం లాంటిది వస్తాయని ఆటో డ్రైవర్లు అక్కడికి వచ్చిన ప్రయాణికులు భయాందోళన పడుతున్నారు. ఈ విషయంపై అధికారులు వెంటనే స్పందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ కట్ట శ్రీనివాస్ గౌడ్,మహేష్ గౌడ్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా సాయి భోజన్

**గర్భిణీలు,బాలింతలు,డయాలసిస్ రోగులకు అన్నదానం**




**బెల్లంపల్లి,ఆగస్టు26(సూర్య రేఖ)** ప్రపంచాన్ని ప్రేమతో,కరుణతో కమ్మిన మదర్ థెరిసా జయంతి సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యం లో మంగళవారం సాయి భోజన్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలు,బాలింతలు,రోగులకు అన్నదానం ఆసుపత్రిలోని గర్భిణీలు బాలింతలు,డయాలసిస్ రోగులు,అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేయగా అందరూ సంతృప్తి వ్యక్తం చేశారు.ట్రస్ట్ వ్యవస్థాపకులు,ప్రముఖ విద్యావేత్తలు,డాక్టర్ కాంపల్లి శంకర్,రాజేశ్వరి మాట్లాడుతూ..ఆకలితో ఉన్నవారిని ఆదరించాలన్నారు.ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దా అన్నదానంతో తృప్తి పరుద్దామన్నారు.సేవే లక్ష్యం,సేవే మార్గం-మానవ సేవే మాధవ సేవ" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్,సభ్యులు జేరిపోతుల చంద్రకళ,సేవకులు పోతురాజుల తిరుపతి,పెండ్యాల కుమార్,ఆయిలీ వెంకటేష్,ఎస్.డి జిలానీ తదితరులు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.మరిన్ని వివరాలకు, అన్నదానం సాయం చేయదలచిన వారు ట్రస్ట్ మేనేజర్ 8106550532 ఫౌండర్స్ 9959269975,9949041595 ను సంప్రదించవచ్చన్నారు.

## బట్వాన్‌పల్లిలో ఘనంగా పొలాల అమావాస్య పండుగ



**బెల్లంపల్లి,ఆగస్టు26(సూర్య రేఖ)** నేతకాని కులస్థుల అతి పవిత్ర పండుగగా భావించే పొలాల అమావాస్య వేడుకలు గ్రామంలో ఘనంగా జరిగాయి.చివరి రోజు గ్రామంలోని మహిళలు నియమ,నిష్ఠలతో గురుగులను తీసుకుని వచ్చి స్థానిక పల్లె చెరువులో నిమజ్జనం చేశారు.అనంతరం పవిత్ర మట్టితో గౌరమ్మను తయారు చేసి భక్తిశ్రద్ధలతో పాటలు పాడుతూ గౌరమ్మకు పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామం అంతా పండుగ వాతావరణంలో నిండిపోయి,భక్తి భావంతో మహిళలు పాల్గొనడంతో కార్యక్రమం అత్యంత వైభవంగా ముగిసింది. నేటితో పొలాల అమావాస్య పండుగ వేడుకలు ముగిసినట్లు గ్రామస్థులు తెలిపారు.




# ఓజీతో లెక్కలు సరిచేయనున్న పవన్



ఒకప్పుడు వసూళ్ల పరంగా రికార్డులు నెలకొల్పుతూ.. ఇండస్ట్రీ హిట్లు కొడుతూ టాలీవుడ్ టాప్ స్టార్లలో ఒకడిగా ఉండేవాడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. ఖుషి, గబ్బర్ సింగ్, అత్తారింటికి దారేది లాంటి చిత్రాలు సాధించిన వసూళ్లు చూసి ఆయా సందర్భాల్లో అందరూ ఆశ్చర్యపోయారు. బాహుబలి కంటే ముందు ఇండస్ట్రీ రికార్డ్ పవన్ పేరిటే ఉంది. ఐతే రాజకీయాల్లో బిజీ అయ్యాక పవన్‌కు సినిమాల మీద ఫోకస్ తగ్గిపోయింది. సరైన కాంబినేషన్లు కుదరలేదు. ఎక్కువగా రీమేక్‌లు చేశాడు. దీంతో ఆయన సినిమాల బిజినెస్, వసూళ్ల స్థాయి పడిపోయింది. అదే సమయంలో వేరే స్టార్లు ముందుకు దూసుకెళ్లిపోయారు. వంద కోట్ల షేర్ అన్నది చాలామందికి కేక్ వాక్ అయిపోయింది. కానీ పవన్ మాత్రం ఇంకా ఆ ఘనతను అందుకోలేకపోవడం ఆశ్చర్యం కలిగించే విషయం. గత దశాబ్ద కాలంలో ఆయన చేసిన స్ట్రెయిట్ మూవీస్ అజ్ఞాతవాసి, హరిహర వీరమల్లు డిజాస్టర్లు కాగా.. రీమేక్ మూవీస్ ఒక స్థాయికి మించి ఆడలేకపోయాయి. దీంతో వంద కోట్ల షేర్ అన్నది పవన్‌కు ఇప్పటికీ కలగానే ఉంది. కానీ ఈ కలెక్షన్ల రికార్డులు ఎప్పుడూ ఆయన దృష్టిలో ఉండలేదు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో పార్టీని నడపడానికి మాత్రమే సినిమాలు చేస్తున్నానని ఆయన చెప్పిన సందర్భాలు చాలానే ఉన్నాయి. ఐతే పవన్ కొత్త సినిమా 'ఓజీ'కి ఉన్న అనూహ్యమైన హైప్ దృష్ట్యా వంద కోట్ల షేర్ అన్నది లాంఛనమే అనడంలో సందేహం లేదు. టాక్ ఎలా ఉన్నా ఈ సినిమా వంద కోట్ల షేర్ సాధించడానికి అడ్డంకులేమీ లేనట్లే. ఐతే పవన్ ఆ ఘనతను సాధిస్తే సరిపోదు. దానికి రెట్టింపు వసూళ్లు రాబడితేనే 'ఓజీ'ని సక్సెస్ ఫుల్ సినిమాగా నిలబెట్టగలడు. ఎందుకంటే ఈ సినిమాకు బిజినెస్ ఆ రేంజిలో జరిగింది. ఓజీ నైజాం హక్కులు మాత్రమే రూ.60 కోట్లు పలకడం విశేషం. ఆంధ్రా రైట్స్ రూ.75 కోట్లు, రాయలసీమయ హక్కులు రూ.25 కోట్ల దాకా పలికినట్లు సమాచారం. ఓవర్సీస్ రైట్స్ అన్నీ కలిపితే మొత్తం బిజినెస్ లెక్క రూ.200 కోట్లకు చేరుతోంది. అంటే ఆ మేరకు 'ఓజీ' షేర్ రాబట్టాల్సి ఉంది.


# రవితేజ ఫ్యాన్స్‌కి బ్యాడ్ న్యూస్.. 'మాస్ జాతర' వాయిదా!

రవితేజ తాజా చిత్రం 'మాస్ జాతర' విడుదల వాయిదా పడుతున్నట్లు గత కొన్నాళ్లుగా సోషల్ మీడియాలో వచ్చిన పుకార్లే నిజమయ్యాయి. ఈ సినిమా రిలీజ్‌ను వాయిదా వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. వాస్తవానికి ఈ చిత్రం ఆగస్ట్ 27న విడుదల కావాల్సింది. కానీ ఇటీవల పరిశ్రమ వ్యాప్తంగా జరిగిన సమ్మెలు మరియు కీలకమైన కంటెంట్ పూర్తి చేయడంలో ఊహించని జాప్యం కారణంగా.. సినిమాను అనుకున్న తేదీకి సకాలంలో సిద్ధం చేయలేకపోయామని నిర్మాతలు అధికారికంగా తెలిపారు. కంగారుగా సినిమాని విడుదల చేయడం కంటే.. కాస్త సమయం తీసుకొని అత్యుత్తమ చిత్రంగా మలిచి, ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని అందించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్మాతలు స్పష్టం చేశారు. మాస్ జతార చిత్రాన్ని అసలైన పండుగ సినిమాగా తీర్చిదిద్దడానికి ప్రతి విభాగం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని, ప్రస్తుతం చిత్రానికి సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయని నిర్మాతలు తెలిపారు. కొత్త విడుదల తేదీ ఇంకా ఖరారు కానప్పటికీ, త్వరలోనే ప్రకటన వస్తుందని పేర్కొన్నారు. అభిమానులు నిరీక్షణకు బహుమానంగా త్వరలో ఆశ్చర్యకర కంటెంట్ రాబోతుందని నిర్మాతలు హామీ ఇచ్చారు మాస్ జాతర విషయానికొస్తే.. 'ధమాకా' వంటి హిట్ ఫిల్మ్ తర్వాత హీరో రవితేజ, హీరోయిన్ శ్రీలీల మళ్లీ జంటగా కలిసి నటిస్తున్న సినిమా ఇది. రవితేజ కెరీర్‌లోని ఈ 75వ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు.



# శ్రీలీల హిందీ డెబ్యూ ఎవరితో

తెలుగులో టాప్ మోస్ట్ డిమాండ్ ఎంజాయ్ చేస్తున్న శ్రీలీల త్వరలో పరాశక్తితో తమిళంలో అడుగు పెట్టనుంది. కన్నడలో జూనియర్ ద్వారా ఆ లాంఛనం అయిపోవడంతో నెక్స్ట్ టార్గెట్ హిందీ కానుంది. తను అక్కడ రెండు సినిమాలు చేసింది. వాటిలో మొదటిది ఇబ్రహీం అలీ ఖాన్ సరసన చేసిన డైలర్. అయితే షూటింగ్ ఏ దశలో ఉందనేది ఇప్పటిదాకా ఎలాంటి అప్డేట్ లేదు. స్త్రీ లాంటి బ్లాక్ బస్టర్స్ నిర్మించిన మాడాక్ ఫిలిమ్స్ దీనికి నిర్మాత. ట్విస్ట్ ఏంటంటే డైలర్ ని నేరుగా ఓటిటి రిలీజ్ చేయాలనే ఆలోచనలో నిర్మాణ సంస్థ ఉందని ముంబై టాక్. అధికారిక ప్రకటన రాలేదు కానీ టాక్స్ బలంగా ఉన్నాయి. డైలర్ కన్నా ఎక్కువగా శ్రీలీల ఆశలు కార్తీక్ ఆర్యన్ తో చేస్తున్న సినిమా మీదున్నాయి. ఆషీకీ 3గా ప్రచారంలో ఉన్న ఈ రొమాంటిక్ లవ్ స్టోరీలో మంచి పాటలు, సైయారా స్థాయిలో రొమాన్స్, యూత్ ని ఆకట్టుకునే అంశాలు చాలా ఉన్నాయని వినికిడి. ఇది థియేటర్ రిలీజ్ అవుతుంది. దీంతో తనకు పెద్ద బ్రేక్ దక్కుతుందనే నమ్మకం శ్రీలీలలో ఉంది. కార్తీక్ ఆర్యన్ తో తన స్నేహం గురించి ముంబై మీడియాలో ఏవేవో ప్రచారాలు జరిగినా వాటిని పట్టించుకోకుండా ముందుకు వెళ్తోంది.




# హనుమాన్ హీరో కొత్త మూవీ.. రిలీజ్ డేట్ ఇదే

బాలనటుడిగా కెరీర్ మొదలుపెట్టి.. హీరోగా 'హనుమాన్'తో పాన్ ఇండియా గుర్తింపు తెచ్చుకున్న తేజా సజ్జా.. ఇప్పుడు 'మిరాయ్'తో రాబోతున్నాడు. ఇది సూపర్ హీరో తరహా సినిమానే. చాన్నాళ్లుగా వాయిదాలు పడుతూ వచ్చింది. ఫైనల్‌గా సెప్టెంబరు తొలివారం రిలీజ్ పెట్టుకున్నారు. ఇప్పుడు మరోసారి వాయిదా పడిందని చెబుతూ కొత్త రిలీజ్ డేట్ ప్రకటించారు. తేజా సజ్జా హీరోగా నటిస్తుండగా.. మంచు మనోజ్ విలన్‌గా చేస్తున్నాడు. రితికా నాయక్ హీరోయిన్. కార్తీక్ ఘట్టమనేని దర్శకుడు. పీపుల్స్ మీడియా సంస్థ భారీ బడ్జెట్‌తో నిర్మించింది. ఈ చిత్రాన్ని తొలుత సెప్టెంబరు 5న రిలీజ్ చేయాలనుకున్నారు. మరి ఏమైందో ఏమో గానీ వారం ఆలస్యంగా అంటే సెప్టెంబరు 12న థియేటర్లలో తీసుకురానున్నట్లు ఇప్పుడు కొత్త పోస్టర్ వదిలారు. అలానే ఈనెల 28న ట్రైలర్ రిలీజ్ చేస్తామని ప్రకటించారు. ఈ సినిమా విడుదలకు ముందే పీపుల్స్ మీడియా సంస్థలో తేజా సజ్జా మరో చిత్రానికి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. రీసెంట్‌గానే ఆ ప్రకటన కూడా వచ్చింది. అయితే అది 'జాంబీరెడ్డి' సీక్వెల్ అని సోషల్ మీడియాలో టాక్ నడుస్తోంది.

# కమర్షియల్ సినిమాల్లో వెయ్యి తప్పులున్నా పట్టించుకోరు

అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'పరదా'. ఈ సినిమాకు ప్రవీణ్ కాండ్రేగులా దర్శకత్వం వహించగా ఆగష్టు 22న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. అయితే ఈ సినిమాపై విమర్శలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ విమర్శలపై తాజాగా స్పందించింది అనుపమ. 'పరదా' సినిమా విజయోత్సవ సభలో ఆమె మాట్లాడుతూ.. కమర్షియల్ సినిమాల్లో ఎన్ని తప్పులు ఉన్నా విమర్శకులతో పాటు ప్రేక్షకులు పెద్దగా పట్టించుకోరని, కానీ ప్రయోగాత్మక, నాయికా ప్రాధాన్యం ఉన్న చిత్రాలను తెరకెక్కిస్తే అందులో వెయ్యి తప్పులు వెతుకుతారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా పరంగానే కాకుండా వ్యక్తిగత జీవితంలో కూడా ఇలాంటి ధోరణులు కనిపిస్తుంటాయని తెలిపారు. కొత్తగా ఏదైనా ప్రయత్నిస్తే దానిని సగం మంది విమర్శిస్తుంటారని, అయితే తాము పడిన కష్టాన్ని గుర్తించి, ఇలాంటి కొత్త కథలను ప్రోత్సహించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల కూడా మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులు మంచి కథలను ఆదరిస్తారనే నమ్మకంతోనే ఈ సినిమా తీశామని, కానీ కొందరు మంచి కంటెంట్‌ను విస్మరించి తప్పులు వెతకడంపైనే దృష్టి సారిస్తున్నారని అన్నారు. ముఖం కనిపించని పాత్రలో నటించేందుకు ఒప్పుకున్న అనుపమ ధైర్యం గొప్పదని, ఈ సినిమాతో ఆమెకు జాతీయ అవార్డు రావాలని ఆకాంక్షించారు.




Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,